సాక్షి 24|7

విశాఖ సిటీ


బుధవారం 3-1-2018

విశాఖ సిటీ | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





సాక్షి 24|7

విశాఖ సిటీ

బుధవారం 3-1-2018



మంచు కురిసే వేళలో..

మంచు కురుస్తున్నా లెక్కచేయకుండా వేకువజామునే బీచ్‌రోడ్‌లో వాకింగ్ చేస్తున్న నగరవాసులు

ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్

13లో

జన్మభూమి వద్దు..
మావూరు రావద్దు!



సమస్యలు చెప్పకోవడానికి వచ్చిన స్థానిక నేతలు, ప్రజలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

- సమస్యలు పరిష్కరించని సభలెందుకు?
- జన్మభూమిలో తొలిరోజే నిరసనల సెగ

మేం అర్జీలు ఇస్తూనే ఉన్నాం.. మీరు హామీలు గుప్పిస్తూనే ఉన్నారు.. చివరికవన్నీ బుట్టదాఖలవుతూనే ఉన్నాయి.. నాలుగేళ్లుగా ఇదే తంతు.. మా వినతులకు పరిష్కారం లభించనప్పుడు ఈ సమావేశాలు వద్దు.. మావూరికే రావద్దు.. అని విశాఖ నగరంతో పాటు జిల్లాలోని చాలా గ్రామాల్లో ప్రజలు అసంతృప్తి సెగలు కక్కారు. అనడమే కాదు.. పలు గ్రామాల్లో సభలను బహిష్కరించారు.

ప్రభుత్వం తలపెట్టిన 'జన్మభూమి-మావూరు' కార్యక్రమం తొలిరోజే నిరసనలు హోరెత్తాయి.. మంత్రి గంటా శ్రీనివాసరావు, టీడీపీ ఎమ్మెల్యేల తోపాటు గ్రామస్థాయిలో అధికార పార్టీ సర్పంచులు సైతం అసంతృప్తి సెగలతో ఉక్కిరిబిక్కిరయ్యారు. రేషన్ కార్డులు, పింఛన్లతో సహా సంక్షేమ పథకాలన్నింటినీ జన్మభూమి కమిటీల సిఫారసుతో టీడీపీవారికే ఇస్తున్నారని వేపగుంట సభలో ప్రజలు ఆరోపించడంతో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అసహనంతో రగిలిపోయారు. బూతు పురాణం అందుకున్నారు. ఏజెన్సీలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కిడారి సర్వేశ్వరరావులపై గిరిజనులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

7లో

- మూగ బాలికపై దారుణంగా అత్యాచారం
- ఆపై ఆమె శీలానికి వెలకట్టిన ఘనులు
- దువ్వాడ ఎస్‌ఈజెడ్‌లో దారుణం
- విషయం బయటకు పొక్కడంతో కేసు నమోదు
- పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు

4లో



విలువల
వలువలూడదీశాడు!

మన్యంలోని మారుమూల గ్రామం నుంచి జనారణ్యంలోకి పొట్ట చేతబట్టుకొచ్చిన లేడి కూన ఆమె.. పైగా మాటలు రాని మూగ..

తమకు ఆటపట్టయిన అటవీ ప్రాంతం కంటే.. జనారణ్యంలోనే క్రూరమైన మానవ మృగాలుంటాయని.. అవి పంజా విసిరి తన శీలాన్ని కబళిస్తాయని.. పాపం.. ఆ లేడి కూనకు తెలియదు..

తన మానాన తను దువ్వాడ ఎస్‌ఈజెడ్‌లోని ఓ సంస్థలో తోటమాలిగా పని చేసుకుంటున్న ఆమె యవ్వనంపై అక్కడే డ్రైవర్ రూపంలో పనిచేస్తున్న ఓ మానవ మృగం కన్ను పడనే పడింది..

అదను చూసి శనివారం పంజా విసిరింది.. బరబరా బస్సులోకి లాక్కుపోయింది..

మాటలు రాని దీనస్థితిలో.. ఆ లేడి కూన కన్నీటి పర్యంతమైంది.. కాళ్లావేళ్లా పడి వేడుకుంది.. తననేమీ చేయవద్దని మొర పెట్టుకంది..

కామంతో కళ్లకు పొరలు కమ్మిన ఆ మృగాన్ని ఆమె కన్నీళ్లు ఏమాత్రం కరిగించలేకపోయాయి..

పశువాంఛ ముందు ఆమె ప్రతిఘటనలూ పనికిరాకుండాపోయాయి.. ఆ పశువు ఆమె మీద పడి.. వలువలూడదీశాడు.. కసితీరా పసిమొగ్గను నలిపేశాడు..

అనంతరం ఆమె బస్సు నుంచి రోదిస్తూ బయటపడి అక్కడున్న సెక్యూరిటీ సిబ్బందికి విషయం చెప్పింది.

ఓ నిస్సహాయురాలికి జరిగిన అన్యాయం కంటే.. సంస్థ పరువు పోతుందనే వారు భయపడ్డారు.. పశుత్వానికి పాల్పడిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె శీలానికి వెలకట్టి చేతులు దులిపేసుకున్నారు..

శనివారం సాయంత్రం జరిగిన ఈ దారుణం మంగళవారం బయటపడింది. పోలీస్ కమిషనర్ దృష్టికి వెళ్లింది. ఆయన ఆదేశాల మేరకు ఫిర్యాదు లేకుండానే పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నిందితుడు విశ్వనాథంపై అత్యాచారం కేసుతోపాటు ఎస్సీ ఎస్టీ, నిర్భయ కేసులు నమోదు చేసి.. ముగ్గురిని నిందితులుగా చేర్చారు.. ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

సాక్షి మైత్రి మహిళ

హోమ్‌నీడ్స్ తయారీలో శిక్షణకు రిజిస్ట్రేషన్ తుదిగడువు నేడు

అల్లిపురం(విశాఖ దక్షిణ): సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో హోమ్‌నీడ్స్ తయారీలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో అందించే కార్యక్రమాలు ● క్యాండిల్ తయారీ, ● గమ్‌తయారీ, ● లిప్ బామ్ తయారీ, ● హెయిర్ ఆయిల్ తయారీ, ● ఫేస్ క్రీమ్ తయారీ, ● వుడెన్ కర్టయిన్స్, డోర్ మేట్స్, ఫ్లవర్‌వాసెస్, డెకరేషన్ వస్తువులు తయారీ, ● షాంపూ, పెయిన్‌బామ్ తయారీ

రిజిస్ట్రేషన్ తేదీలు : ఈనెల 3వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు

శిక్షణా తేదీలు

ఈనెల 4 నుంచి 10 వరకు (ఆరు రోజులు) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు

ఫీజు వివరాలు: వెయ్యి రూపాయలు

రిజిస్ట్రేషన్, శిక్షణా స్థలం : జమున శ్రీ బ్యూటీ పార్లర్, విరాట్‌నగర్, నియర్ హనుమాన్ టెంపుల్, ప్రహ్లాదపురం, విశాఖపట్నం, వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9666283534, 9885652467

గమనిక: కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేయబడును.

6,7 తేదీల్లో విజ్ఞాన్‌లో యువతరంగ్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఈవో పవన్‌కృష్ణ, ఇతర అధికారులు

విశాఖ కల్చరల్ : ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ప్రజ్ఞాపాటవాలను వెలికితీసేందుకు ఈనెల 6,7 తేదీల్లో తమ కళాశాల ప్రాంగణంలో 'యువతరంగ్' నిర్వహించనున్నట్లు విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల సీఈవో కొసరాజు పవన్‌కృష్ణ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. యువతరంగ్‌లో విద్యార్థులకు ఫిల్మ్‌మేకింగ్, డ్రామా, ఫొటోగ్రఫీ, సంగీతం, డ్యాన్స్, పెయింటింగ్, మైక్రో ఆర్ట్, నెయిల్ ఆర్ట్ వంటి ఎన్నో అంశాలతోపాటు, పలు క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఇందుకు అన్ని కళాశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. విజేతలకు రూ.5 లక్షలకు పైగా విలువచేసే బహుమతులను అందజేయనున్నట్టు తెలిపారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ఆయా రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులిస్తామని చెప్పారు. యువతరంగ్‌కు విశిష్ట అతిథులుగా ఐఏఎస్ అధికారులు వి.వి.లక్ష్మీనారా యణ(సీబీఐ పూర్వ జేడీ), అద్దంకి శ్రీధర్‌భాబు హాజరుకానున్నారని తెలిపారు. దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు నాగశౌర్య, హర్షవర్ధన్ ప్రత్యేక ఆకర్షణగా నిలు స్తారన్నారు. యువసింగర్స్ గీతామాధురి, రమ్య, బెహరా, ధనుంజయ్, జానకీరావు రానున్నారని చెప్పారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఏఎస్ కర్ణ కమాండర్ వరుణ్‌సింగ్ వంటి ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. నగరంలోని కళాశాలలు, విజ్ఞాన్ విద్యార్థులు కలసి సుమారు 25 వేలు మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం, విజ్ఞాన్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషారావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, అడ్మిషన్స్ డీన్ మధుసూదనరావు, అడ్మిన్ డీన్ హరిగోవిందరావు, విజ్ఞాన్ స్కూల్స్(తిమ్మాపురం) సీఈవో అరుణ పాల్గొన్నారు.

ఇంటర్ స్టీల్ చెస్ చాంపియన్‌గా విశాఖ ఉక్కు



క్రీడాకారులను అభినందిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీఎండీ మధుసూదన్

ఉక్కునగరం(గాజువాక): ఇంటర్ స్టీల్ చెస్ చాంపియన్‌షిప్‌ను విశాఖ ఉక్కు జట్టు కైవసం చేసుకుంది. స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో గత వారం రూర్కెలా స్టీల్‌ప్లాంట్‌లో ఇంటర్ స్టీల్ చెస్ చాంపియన్‌షిప్ 2017–18 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గట్టి పోటీదారులైన టిస్కో, రూర్కెలా క్రీడాకారులను ఓడించి మొదటిసారి విశాఖ స్టీల్‌ప్లాంట్ క్రీడాకారులు చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉక్కు పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో సీఎండీ పి.మధుసూదన్ క్రీడాకారులు అభిషేక్ మైటీ (కెప్టెన్), వీఎన్ నాయుడు, ఏటీ శివప్రసాద్, పీజే కిరణ్‌కుమార్, ఆర్.చైతన్య, డీవీ రమణ, ఎం.ఆదినారాయణలను అభినందించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఆర్‌వీ రావు, స్పోర్ట్స్ విభాగాధిపతి ఎం.ఎస్.కుమార్, అధికారులు కాశీ విశ్వేశ్వరరావు, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

రేపు నగరానికి సీఎం రాక

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం నగరానికి రానున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం వద్ద జన్మభూమి–మా వూరు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన నగరానికి విచేస్తున్నారు. ఉదయం 11.45 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి 12.30 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 12.40 గంటలకు హెలీకాప్టర్ ద్వారా ఇచ్ఛాపురం బయలుదేరుతారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని తిరిగి 4.40 గంటలకు హెలీకాప్టర్ ద్వారా నగరానికి చేరుకుంటున్నారు. నగరంలోని పోర్టు గెస్ట్ హౌస్‌లో రాత్రికి బస చేస్తారు.

డాక్టర్ వినయకు బంగారు పతకం



వినయకు గోల్డ్‌మెడల్ అందిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): అనెస్థీషియా మాస్టర్ డిగ్రీలో (2017) అత్యధిక మార్కులు సాధించిన డాక్టర్ వినయకు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్, కేజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ పున్నకుమారి డాక్టర్ దేశెట్టి పార్వతి, దేశెట్టి గోపాలరావు మెమోరియల్ గోల్డ్ మెడల్‌ను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో అనెస్థీషియా డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.సత్యనారాయణ, తదితర వైద్యులు పాల్గొన్నారు.

బెల్లం మార్కెట్ కళకళ

- రికార్డు స్థాయిలో బెల్లం దిమ్మలు
- రూ.1.8 లక్షల వరకు బెల్లం లావాదేవీలు
- ఈ సీజన్‌లో ఇదే అధికం

అనకాపల్లి: అనకాపల్లి బెల్లం మార్కెట్లో మంగళవారం రికార్డు స్థాయిలో బెల్లం లావాదేవీలు జరిగాయి. 2017–18 సీజన్‌కుగానూ అత్యధిక బెల్లం దిమ్మలు వచ్చిన రోజుగా నమోదైంది. మార్కెట్‌కు 42,581 దిమ్మలు వచ్చాయి. మొదటి రకం గరిష్టంగా క్వింటాల్‌కు రూ.3,560 పలకగా మూడో రకం కనిష్టంగా రూ.2,590 పలికింది. ఈ మేరకు కోటి 80 లక్షల రూపాయల వ్యాపారం జరిగింది. గత నెల 26న అనకాపల్లి మార్కెట్‌కు 21,279 బెల్లం దిమ్మలు రాగా స్పెషల్ రూ.3,880 పలికింది. అయితే బెల్లం ధరలు పుంజుకోకపోవడంపై వ్యాపారులతోపాటు రైతులు నైరాశ్యంలో ఉన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని బెల్లాన్ని అధికంగా తయారు చేయడం ఆనవాయితీ. ప్రస్తుతం అనకాపల్లి నుంచి ఒడిశా, పశ్చిమ బెంగాల్, గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళ్తున్నట్లుగా ఇక్కడి వర్తకులు చెబుతున్నారు.

మూడు నెలల్లో... : 2017–18 సీజన్‌కుగానూ ఇప్పటి వరకు సుమారు రూ.50 కోట్ల వ్యాపారం జరిగింది. 2016–17 సీజన్‌లో 4 లక్షల 80 వేల 619 క్వింటాళ్ల మేరకు 146.70 కోట్ల వ్యాపారం జరిగింది. గత సీజన్‌ను అధిగమించాలంటే ఈ ఏడాది మరొక వంద కోట్ల రూపాయల వ్యాపారం జరగాల్సి ఉంది. 2016–17 సీజన్‌లోని జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాల్లో సుమారు రూ.90 కోట్ల వ్యాపారం జరిగింది. అయితే ఆ మూడు నెలల్లో బెల్లం ధరలు గణనీయంగా పెరిగాయి. గత ఫిబ్రవరిలో మొదటి రకం క్వింటాల్ గరిష్టంగా రూ.4080 పలకగా మార్చిలో సైతం మొదటి రకం 4075, కనిష్టంగా రూ.3909 పలికింది. కానీ ఈ ఏడాది ధరల పరంగా ఇంకా మార్కెట్ పుంజుకోలేదు. రూ.3560 వద్ద మొదటి రకం నిలిచిపోయింది. కనీసం మొదటి రకం క్వింటాల్‌కు 4 వేల రూపాయలు దాటితేనే రైతులకు కాస్తో కూస్తో గిట్టుబాటు అవుతుంది. ఇక మూడో రకం సైతం కనిష్టంగా రూ.2590 పలకడం సైతం రైతులను నిరాశ పరుస్తోంది. నల్లబెల్లంగా పరిగణించే మూడో రకాన్ని గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి క్వింటాల్‌కు రూ.2700 చెల్లించేవారు. ప్రస్తుతం మార్క్‌ఫెడ్ నుంచి బెల్లం కొనుగోలు చేసే ప్రక్రియకు ప్రభుత్వం పూనుకోలేదు. ఇదిలా ఉండగా గత సీజన్‌లో అధిక ధరలకు కొనుగోలు చేసిన బెల్లం కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండడం వలన ఇపుడు తక్కువ ధరకు తప్పనిసరి పరిస్థితుల్లో విక్రయిస్తూ వ్యాపారులు సైతం నష్టపోతున్నారు. మరోవైపు అనకాపల్లి బెల్లం మార్కెట్లో ఆన్‌లైన్ ద్వారా బెల్లం లావాదేవీలు జరపాలని మార్కెటింగ్ శాఖాధికారులు ఇక్కడి వర్తకులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు.

నేటి డ్రా

వేదిక : సెల్‌పాయింట్, సీతమ్మధార

సమయం : సా॥ గం॥ 4.30 ని॥లకు



మూగ యువతిపై మృగాడి పంజా

వివస్త్రను చేసి గిరిజన బాలికపై కామాంధుడి అత్యాచారం

దువ్వాడ ఎస్ఈజెడ్‌లోని హెచ్‌బీఎల్ కంపెనీ డ్రైవర్ దారుణం

- బాధితురాలికి రూ.లక్ష ఇచ్చి కప్పిపుచ్చేందుకు యత్నం
- విషయం తెలియడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, నిర్భయ కేసులు నమోదు చేసిన దువ్వాడ పోలీసులు
- అదుపులో నిందితుడు... మరో ఇద్దరిపై కూడా కేసు నమోదు
- మైనర్‌తో పని చేయించుకుంటున్న కంపెనీ యాజమాన్యంపై కేసు

అగనంపూడి(గాజువాక):

అరుకు ప్రాంతంలోని లోతూరు గ్రామానికి చెందిన బధిర, గిరిజన బాలిక (17) దువ్వాడ ఎస్ఈజెడ్‌లో అత్యాచారానికి గురైంది. ఈ బాలిక హెచ్‌బీఎల్ కంపెనీలో ఐదు మాసాల నుంచి తోటమాలిగా పనిచే స్తోంది. కంపెనీకి సమీపంలోని దువ్వాడ సెక్టార్ – 1లో సోదరునితో కలిసి నివాసముంటోంది. అదే కంపెనీ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న సీహెచ్.విశ్వనాథం ఆమెపై కన్నే శాడు. శనివారం సాయంత్రం ఒంటరిగా పని చేసుకుంటున్న ఆమెను కంపెనీ ఆవరణలోని బస్సులోకి బలవంతంగా లాక్కొని వెళ్లాడు. ఆమె ఏడుస్తున్నా, వద్దని వారిస్తున్నా, వేడుకుంటున్నా కామాంధుడు ఆమెను వివస్త్రను చేసి కోరిక తీర్చుకున్నాడు. ఆ తర్వాత ఆమె ఏడుస్తూ పరుగులు తీయ డంతో వీఎస్ఈజెడ్ సెక్యూరిటీ సిబ్బంది ఆరా తీసి విషయం తెలుసుకున్నారు. అయినప్పటికీ వారు పోలీసు లకు ఫిర్యాదు చేయకుండా గోప్యంగా ఉంచారు.

శీలానికి వెలగట్టిన దుర్మార్గులు

జరిగిన అఘాయిత్యం బయటకు పొక్కితే కంపెనీ పరువు పోవడంతోపాటు సెజ్‌కు చెడ్డపేరు వస్తుందని భావించిన సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్ బంధువులు మూగ బాలిక శీలానికి వెలగట్టారు. డ్రైవర్ తరపున పెద్ద మనుషులు, సెక్యూరిటీ సిబ్బంది ద్వారా లక్ష రూపాయలు బాధితురాలి చేతిలో పెట్టి చేతులు దులిపేసుకున్నారు. అయితే అప్పటికే విషయం బయటకు పొక్కడం, నగర పోలీస్ కమిషనర్ దృష్టికి వెళ్లవడంతో దువ్వాడ పోలీసులు ఫిర్యాదు లేకుండానే కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితు నిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, నిర్భయ కేసు, అత్యా చారం కేసు నమోదు చేశారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం కేజీహె చ్‌కు పంపించారు. ఇదిలా ఉంటే బాల కార్మిక చట్టాన్ని ఉల్లంఘించి మైనర్‌తో కంపెనీలో పనులు చేయించు కుంటున్న కంపెనీ యాజమా న్యంపై కూడా కేసు నమోదు చేశారు. దువ్వాడ సీఐ సాయి సెలవులో ఉండడంతో గాజువాక సీఐ ఇమ్మానుయేల్ రాజు కేసు నమోదు చేశారు.

ముగ్గురిపై కేసు నమోదు

అఘాయిత్యానికి పాల్పడిన బస్సు డ్రైవర్ విశ్వనాథం ప్రధాన నిందితునిగా, విషయం తెలిసి కూడా దాచిపెట్టడా నికి ప్రయత్నించారనే ఆరోపణలపై వీఎస్ఈజెడ్ సెక్యూరిటీ అధికారి ప్రకాశరావుపై రెండో నిందితునిగా, బస్సు యజమాని అప్పలరాజుపై మూడో నిందితునిగా కేసు నమోదు చేశారు. ప్రస్తుతం కామాంధుడు విశ్వనాథం పోలీసుల అదుపులో ఉన్నాడు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారించే అధికారం ఏసీపీ స్థాయి అధికారికే ఉండడంతో బుధవారం నుంచి ఆయన విచారిస్తారు.



నిందితుడు అత్యాచారం చేసింది ఈ బస్సులోనే

అత్యాచారం కేసు నమోదు



సంఘటనా స్థలాన్ని, బస్సును పరిశీలించాక బాలికపై అత్యాచారయ త్నం జరిగినట్టు ముందు భావించాం. బాధితురాలి సోదరుని ఫిర్యాదులో బాలికకు కడుపునొప్పి వస్తున్నట్టు పేర్కొనడంతో అత్యాచారం జరిగి ఉంటుందని భావించి వైద్య పరీక్షల కోసం కేజీహెచ్‌కు పంపించాం. నిందితుడిని విచారిస్తున్నాం. నిందితునికి సహకారం అందించిన వారిపై, కేసు మాఫీ చేయడానికి రాయబేరాలు సాగించిన వారిపై కూడా కేసు నమోదు చేస్తాం.

– రామ్మోహన్‌రావు, సౌత్ ఏసీపీ

పోలీసులకు ఝలక్!



హత్య కేసు నిందితులు



నిందితులను జైలుకు తరలిస్తున్న పోలీసులు

- కోర్టులో లొంగిపోయిన హత్య కేసు నిందితులు
- నాలుగు రోజులుగా దర్యాప్తు చేసినా దొరకని వైనం
- 12 వరకు రిమాండ్ విధించిన న్యాయమూర్తి

విశాఖ క్రైం:

నాలుగు రోజులుగా పోలీసులు విస్తృతంగా గాలించినా దొరకని హత్య కేసు నిందితులు ఒకటో అదనపు ప్రధాన మెట్రోపా లిటిన్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం లొంగిపోయారు.

గత నెల 29వ తేదీ రాత్రి అశీలుమెట్ట కూడలి ద్వారకా వైన్స్ వద్ద ఆశోక్‌నగర్‌కి చెందిన పెద్దాడ సురేష్ (30) హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఎ1 సతివాడ వినోద్, ఎ2 తగరంపూడి సురేష్, ఎ3 గుళ్లేల ప్రశాంత్, ఎ4 రఘుబాబులకు మేజిస్ట్రేట్ డి.శేషయ్య ఈ నెల 12వ తేదీ వరకు రిమాండ్ విధిం చారు. అనంతరం వీరిని పోలీసులు జైలుకు తర లించారు.

పోలీసులకు చిక్కకుండానే...

గత నెల 29వ తేదీ రాత్రి అశీలు మెట్ట కూడలి ద్వారకా వైన్స్ వద్ద ఆశోక్‌నగర్‌కి చెందిన పెద్దాడ సురేష్ (30)పై గుర్తు తెలియని యువకులు కత్తులు, గొడ్డలితో దాడి చేసి పరారయ్యారు. అనంతరం నగరం లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 30న సురేష్ మృతి చెందాడు. హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. సమీపం లోని పాత నేరస్తులు ఉంటున్న ప్రాంతాలన్నీ పరిశీలించారు. ద్వారాకా జోన్ సీఐ నేతృ త్వంలో బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. ఒకదశలో సీసీ కెమెరా ఫుటేజీ ఆధారం గా నిందితులను గుర్తించారు. శుక్రవారం దాడి జరగడానికి ముందురోజు గురువారం రాత్రి వైన్‌షాపు వెనుక రోడ్డులో పెద్దాడ సురే ష్, నిందితులకు మధ్య గొడవ జరిగినట్లు నిర్ధారించారు. అయినప్పటికీ దొరకని నిందితులు పోలీసులకు కనిపించకుండా కోర్టులో లొంగిపోవడం సర్వత్రా చర్చ నీయాంశమైంది. ఆరిలోవకు చెందిన ప్రశాంత్ (ఆలియాస్ ప్రసాద్), మధుర వాడకు చెందిన సురేష్, రేసపువానిపాలెంకు చెందిన వినోద్, రఘుబాబు అనే ఆటోడ్రైవర్ సురేష్‌పై దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు.

బ్యాంకు ఖాతాలో రూ.1.60లక్షలు మాయం

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): బ్యాంకు ఖాతాలోని రూ.1.60లక్షలు గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేసిన ఉదంతమిది. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరం లోని ఆర్‌కే బీచ్ దరి హార్బర్‌పార్కు ఎక్స్‌టెన్షన్ లోని పోర్టు క్వార్టర్స్‌లో నివసిస్తున్న మేరుగుమళ్ల రవికిశోర్‌కి మురళీనగర్‌లోని కెనరా బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఈ నెల ఒకటిన అతని మొబైల్‌కి బ్యాంకు నుంచి రూ.1.60లక్షలు విత్‌డ్రా అయిన ట్టుగా మెసేజ్ రావడంతో కంగుతిన్నాడు. తన ప్రమేయం లేకుండానే నగదు ఎవరో డ్రా చేశా రంటూ ఆయన మంగళవారం మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ బెండి వెంక టరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీ షీటర్ హత్యకేసులో ఏడుగురి అరెస్ట్

అక్కిరెడ్డిపాలెం(గాజువాక): జీవీఎంసీ 65వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో విశాఖ డెయిరీ గోడ చివర గల మల్లమ్మ పేరంటాల ఆలయం వద్ద జనవరి 1న వేకువజామున షేక్ కుమార్ (24) అనే రౌడీ షీటర్‌ను హత్య చేసిన ఏడుగురిని పోలీసులు అరె స్ట్ చేశారు. ఏడుగురు యువకులు మద్యం మత్తు లో ఘర్షణకు దిగి రాయితో కుమార్ తలపై మోది న విషయం తెలిసిందే. హత్య జరిగిన వెంటనే యువకులు గ్రామం నుంచి పరారయ్యారని పోలీ సులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఏడుగురు యువకులు హత్యకు పాల్ప డినట్లు నిర్ధారించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో నిందితులంతా మంగళవారం మధ్యాహ్నం గాజువాక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



జలగడుగుల నరసింహులు

పద్మనాభం(భీమిలి): మండలంలోని మద్దిలో ఒక యువ కుడు అనుమానాస్ప దంగా మృతి చెందినట్టు ఎస్‌ఐ ఎస్.రామమూర్తి తెలిపారు. ఎస్‌ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. మద్దికి చెందిన జలగడుగుల నరసింహులు (21) ఆదివారం రాత్రి ఏడు గంటల నుంచి కనిపించ లేదు. మంగళవారం మద్దిలోని బి.లక్ష్మణరావు మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది వేలాడి ఉన్నాడు. దీనిపై మృతుని సోదరి మీసాల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

లారీ ఢీకొని యువకుడి దుర్మరణం





లారీ చక్రాల కింద ఇరుక్కుపోయిన మృతదేహం, (అంతర చిత్రం) గండి నాయుడు (ఫైల్ ఫొటో)

సబ్బవరం(పెందుర్తి): ఆనందపురం – అన కాపల్లి జాతీయ రహ దారిపై సబ్బవరం జోడుగుళ్ల వద్ద ఒక యువకుడు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో అక్కడిక క్కడే మృతిచెందాడు. స్థానికు లు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సబ్బవరం పాత పోస్టాఫీస్ వీధిలో ఉంటున్న గండి నాయుడు(22) మంగళవారం ఉదయం పనులు చేసుకు నేందుకు పొలంలోకి వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత సమీపంలోని జోడుగుళ్ల జంక్షన్ వద్ద టీ తాగేందుకు వెళ్లాడు. టీ తాగిన తర్వాత మళ్లీ పొలంలోకి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా అనకాపల్లి నుంచి పెందుర్తి వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. లారీ చక్రాల కింద తల నలిగిపోవడంతో గండి నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమా చారం అందుకున్న సబ్బవరం ఎస్‌ఐ ఎన్.ప్రభాకర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరు కుని మృతుని వివరాలు సేకరించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమ దానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపు లోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్ప త్రికి తరలించారు. మృతునికి తండ్రి సన్నిబాబు, తల్లి మహాలక్ష్మమ్మ, తమ్ముడు అప్పలనాయుడు, ముగ్గురు అక్కలు ఉన్నారు. చేతికి అందొచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తు న్నారు. మృతిని బావ కొల్లి గంగునాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలియజేశారు.



కరుణించమ్మా గంగమ్మా





గంగమ్మ చెంతకు ఘటాలతో బయలు దేరిన మత్స్యకార మహిళలు, నాయకులు



పవిత్ర జలాలను సముద్రంలో కలుపుతున్న మహిళలు



భీమునిపట్నం: ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షించాలని గంగమ్మతల్లిని కోరుతూ మంగళవారం ఇక్కడి ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో మత్స్యకార మహిళలు గంగాదేవి ఉత్సవాన్ని నిర్వహించారు. ఏటా జనవరి మొదటి మంగళవారం ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చూడాలని పూజలు చేస్తారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ తోకూడిన పవిత్ర జలాలను బిందెలతో మెయిన్‌రోడ్డులో ఊరేగింపు చేపట్టారు. అనంతరం బీచ్ సమీపంలోని పోలమాంబ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సముద్ర తీరానికి చేరుకున్నారు. అక్కడ సునామీ, హుద్‌హుద్‌లాంటి ఉపద్రవాలు రాకుండా తమను కాపాడాలని సముద్రుడికి నమస్కరించి ప్రార్థనలు చేశారు. అనంతరం వెంట తీసుకు వచ్చిన పవిత్ర జలాలను సముద్రంలో కలిపారు. ఇందులో గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, మత్స్యకార పెద్దలు వాసుపల్లి గరగయ్య, మారుపల్లి అప్పన్న, అల్లిపిల్లి గురువులు, పుక్కళ్ల అమ్మోరు, వాసుపల్లి అమర్, కారి రాము, బడే సురేష్, కారి గురుమూర్తి, చింతకాయల రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలి

- లక్ష్మీపురం అగ్నిప్రమాద బాధితులకు వైఎస్సార్‌సీపీ చేయూత



లక్ష్మీపురంలో బాధితులకు సామగ్రి అందజేస్తున్న విజయనిర్మల, శ్రీనివాసరెడ్డి

తగరపువలస: అగ్నిప్రమాదాల్లో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలని వైఎస్సార్‌సీపీ భీమిలి సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల డిమాండ్ చేశారు. భీమిలి మండలం లక్ష్మీపురంలో సోమవారం ఇల్లు కాలిపోయిన బాధితుడు కాళ్ల సన్యాసి కుటుంబానికి మంగళవారం ఆమె బియ్యం, వంటసామగ్రి, దుస్తులు, నగదు అందించారు. ఆమె మాట్లాడుతూ మూడేళ్ల కిందట తాటితూరు యాతపేటలో ఇళ్లు కాలిపోయిన 15 కుటుంబాలకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి సాయం అందించలేకపోయిందన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాట్ల పెదబాబు, సర్పంచ్ మద్దిల వెంకటరమణ, ఎంపీటీసీ మొకర సూర్యకాంతం, జిల్లా కార్యదర్శి బోని బంగారునాయుడు, మండల కార్యదర్శి కె.అప్పలనారాయణ, ప్రచారకార్యదర్శి గాడు శ్రీను, రైతు విభాగం అధ్యక్షుడు ఎం.పైడినాయుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కె.అప్పలనాయుడు పాల్గొన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి సేవాపీఠం ప్రతినిధి గాడు తాతినాయుడు, సర్పంచ్ కె.జోగినాయుడు బియ్యం అందజేశారు.

ఆదిభట్లకు నివాళి

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటో వార్డు బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసుకు విద్యార్థులు నివాళులర్పించారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయుడు ఆర్. అప్పలరాజు ఆదిభట్ల గురించి విద్యార్థుల కు వివరించారు. చిన్ననాటినుంచి ఆదిభట్ల పద్యా లు, శ్లోకాలు కంఠస్థలం చేసేవారన్నారు. ఆయన రచనల్లో రామచంద్ర శతకం,కాశీశతకం, హరికథా మృ తం, తారకం గ్రంథాలు ముఖ్యమైనవన్నారు.

మరుగు దొడ్ల వివరాల సేకరణ

ఆనందపురం : శొంఠ్యాంలో ఉన్న ఎన్ఎస్ఆర్ ఐటీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు మంగళవారం శొంఠ్యాం, ముకుందపురం, శిర్లపాలెం గ్రామాల్లో పర్యటించి మరుగుదొడ్ల పై స్థానికుల నుంచి వివరాలు సేకరించారు.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్‌లో భాగంగా విద్యార్థులు సర్వే నిర్వహిస్తున్నారని వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.వెంకటేష్, జి.రమేష్, 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ చిట్టివలస 5వ వార్డుకు చెందిన జీరు ఆదిబాబురెడ్డి మంగళవారం 250 మంది క్రిస్టియన్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో రూ.10వే విలువైన పుస్తకాలు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు.

మజ్జిపేట హైస్కూల్‌లో మోడల్ జన్మభూమి

తగరపువలస: భీమిలి మండలం మజ్జి పేట జెడ్పీహైస్కూల్‌లో మంగళవారం మోడల్ జన్మభూమి కార్యక్రమం నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయుడు ఎం. కృష్ణారావు అధ్యక్షతన ఆయన నోడల్ ఆఫీసరుగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులు అధికారులుగా.. విద్యార్థులు ప్రజలుగా భావించి పంచాయతీ సమస్యలు ప్రస్తావించారు. కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు.

నేటి నుంచి రఘులో క్రికెట్ పోటీలు

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి క్రికెట్ పోటీలు జరుగనున్నాయి. సౌత్‌జోన్ అంతర విశ్వవిద్యాలయాల బాలుర క్రికెట్ పోటీలను మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించనున్నట్టు రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు ఒక ప్రకటనలో తెలిపారు.

మారికవలసలో రసాభాస



ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వైఎస్సార్ సీపీ నేత జేస్ రెడ్డి, మహిళలు

మధురవాడ: డంపింగ్ యార్డు పొగతో అనారోగ్య పాలవుతున్నామని, తాగునీరు గురించి అడిగితే రెండు బిందెలు నీరు సరిపోతోందని జెడ్సీ సత్యవేణి చెప్పడం ఎంత వరకు సమంజసమని మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన రమణమ్మ, లీలావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జేఎస్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. జీవీఎంసీ 5వ వార్డు మారికవలస జీవీఎంసీ కల్యాణ మండపం వద్ద మంగళవార జన్మభూమి సభ జెడ్సీ సత్యవేణి అధ్యక్షతన జరిగింది. కోటా ద్వారా బియ్యం తప్పా ఏమీ ఇవ్వడం లేదని, కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. పొగతో కాలనీ ఉండలేక పోతున్నాం. తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసులు రంగంలోకి దిగినా ప్రయోజనం లేకపోయింది. వైఎస్సార్ సీపీ 4వ వార్డు కార్యదర్శి గుమ్మడి మధు, 5వ వార్డు వివిధ విభాగాలు నాయకులు పాపారావు, తీరును ఎండగట్టారు. గందర గోళం మధ్యనే చంద్రన్న బీమా కార్డులు, డ్వాక్రా రుణ పత్రాలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

CHANGE OF NAME

I, **YESU PRABHA CHODISETTI** (Old Name) W/o. Kanigulla Appa Rao Residing at Door No : 13-2-6/7, Akshaya Ram Enclave, Flat No.203, Maharanipeta, Visakhapatnam-2 Hence forth My name / surname is known and called as **KANIGULLA PRABHA** (New Name)

Services

BUSINESS OFFER

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1530]

■ KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-2571223. [V- 9732]

■ SVR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. ఫోన్ :- 92461 47017/ 81868 72238 [V- 5433]

■ బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

■ బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువు లను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■ Gold Netic బంగారం బ్యాంకులలో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

OLDAGE HOME

■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 680436]

మద్యపానం మానేయడం ఎలా?

■ బరువు పెరగడానికి, బుగ్గలు లోపలికి పోయిన వారికి మందు మాన్పించడానికి, జాయింట్ పెయిన్స్, ఆస్తమా, షుగర్, విశాఖపట్నం: హోటల్ ద్వారకా, చావులమదం జం॥ రైల్వేస్టేషన్ రోడ్ ప్రతినెల 5,19 తేదీలలో లాడ్జిలో మందులు. [V- 631]

WEIGHT LOSS

■ 5వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-15092]

AYURVEDIC

■ దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 7794009622. [H-684405]

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

PEST CONTROL

■ Hari Pest Control చెదలు, బొద్దింకలు, దోమలు, ఎలుకలు, బల్లులు, నల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వ బడును. PH: 90100 01239, 90002 53982. [V- 617877]

T.V. REPAIR

■ 84990 25866. మీ ఇంటి వద్దనే అన్ని కంపెనీల కలర్ TVలు, LED, DVD మైక్రోఓవెన్స్ వాషింగ్ మిషన్స్, A/C, ఫ్రిజ్ 3సం॥ సర్వీస్ వారెంటీతో రిపేర్ చేయబడును. శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్. [V- 688816]

XEROX

■ న్యూయర్ స్పెషల్ ఆఫర్ : A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666. [V- 5439]

ASTROLOGY

■ నాడీ జ్యోతిష్యం... మీ చేతి బొటనవేలి ముద్ర ఆధారంగా తాళపత్ర గ్రంథం నుంచి మీ జీవిత విశేషములు చెప్పబడును. మార్గదర్శి చిట్ ఎదురుగా. NAD కొత్త రోడ్. వైజాగ్-9. ఫోన్: 94908 05577, 90005 70275. [V-2011]

■ మీరు అనుభవించడానికి వున్న ఒకే ఒక్క అవ కాశం ఈ జీవితం. జీవితాన్ని క్వీన్ సైజులో అనుభ వించండి. జ్యోతిష్యం, వాస్తు రంగాలలో నిష్ణాతులు యిన డా॥ సూర్యసిద్ధాంతి గారిని గురు, శుక్రవారా లలో ఒకసారి కలవండి. Opp. జింక్‌గేట్, న్యూ గాజువాక, వైజాగ్ ✆ 94401 59330, 99899 95087 [B-2337]

COMPUTER SERVICES

■ కేవలం 2 గంటల్లో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద 2nd Hand Laptop & Computer అమ్మబడును / కొనబడును. PH: 98663 21992. [V- 2698]

Real Estate

PLOT FOR SALE

■ పెందుర్తి వద్ద అందరికీ అందుబాటు ధరలలో ప్లాట్స్ అమ్మకం కలదు. పంచాయతీ VUDA ప్లాట్స్ కూడా అమ్మకం. ✆ 91602 30227, 78934 14548 [V- 2012]

FLAT FOR SALE

■ **2 BHK 1025 sft 3rd Floor Flat.** Gitam College Main Road Yandada, Car Parking, Lift. For Sale Cont : 80999 20300. [V- 688813]

■ **Group House 2 BHK N/F Registerd** New Construction. Rs.23Lakhs Nr. Pinnacle Hospital, Aarilova. 2 Wheel Park Only. Ph : 99669 11795, 75692 45505 [V- 617869]

HOUSE FOR SALE

■ **Individual G+1 House in 267 sq.yds,** 2 Road Corner, West Gate, North Entrance, 2 BRTS Roads. 2 Cars Park @ Gopalapatnam, (Vuda) Balaji Gardens (1.80 cr) ✆ 98851 80930 [V- 5440]

SITE FOR SALE

■ భోగాపురం ఎయిర్‌పోర్ట్ హైవేకుఆనుకుని మరియు బీచ్ రిసార్ట్స్‌లో ఉడావెంచర్ గజం: 8000/- విజయనగరంలో 4000/- (లోన్ సదుపాయంతో) C: 7997911911, 7799334841 [S- 614919]

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సం[ప్ర॥ 7060155247, 8449459755 [G-607]

Wanted

■ మీ ప్రస్తుత ఉద్యోగానికి/చదువుకి ఎలాంటి ఆటంకం లేకుండా నిజాయితీగా ప్రముఖ కార్పొరేట్ కంపెనీతో పార్ట్‌టైం 15 వేలు+, ఫుల్‌టైం 30 వేలు+ ఆదాయం సంపాదిస్తూ మీ కల్ని నిజం చేసుకొనే గొప్ప అవకాశం ఆఫీస్ అడ్రస్ & ఉచిత సెమినార్ కొరకు సంప్ర ॥ 70958 17777. [V- 617879]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌ఛార్జ్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 + OTతో 18,000/- + బోనస్ 2 వేలు రూం+బో॥ఫ్రీ. ఫోన్: 99894 05910 / 77996 87165. [V- 304]

■ గాజువాక, గోపాలపట్నం, జగదాంబలో ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. జీతం : 10,000, వయస్సు :-18 నుండి 37. ✆ 96184 89173, 96034 63555. [V- 302]

■ S.C, S.T, B.C, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6162]

■ **Medical Transcription Medlines** provides Training cum Immediate Job Placement for a Reputed MTSO. Ph: 81062 24343, 0891-6646606. [V- 613]

■ సీతమ్మధారలో ప్రముఖ టైలరింగ్ సంస్థలో పనిచేయుటకు కటింగ్ మాస్టర్స్ & మోడల్ బ్లౌజెస్ కుట్టగలిగిన వారు కావలెను. ✆ 99087 67681, 73865 59076. [V- 228]

■ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5 సం॥ అగ్రిమెంటు. R.J. ఎంటర్ ప్రైజస్ –82978 57530 [R-1303]

■ గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్–64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్–52, ట్రాలీ సూ॥వైజర్స్–48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18–35, Qul: 7th–డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ Vizagలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. సంప్రదించండి. Cell: 80085 57071 [G-1019]


■ ప్రముఖ ఇన్సూరెన్స్, టెలికం కంపెనీలో రైటింగ్ వర్క్ (రైటర్స్‌గా) చేయుటకు స్త్రీ/పు కావలెను. మీ ఏరియాలోనే అవకాశం. Q: 10th. 10 ఖాళీలు మాత్రమే కలవు. జీతం: 8 వేలు. Ph: 8297810970, www.homejob999.com [A-302]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI అల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/– వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్ర: 99488 50862, 99488 50896 [G-628]

■ ఇంట్లో పనిచేయుటకు ఏ బాదర బందీ లేని ఆడ పనిమనిషి కావలెను. వయస్సు: 35 సంవత్సరాలపైన, వసతి ఇవ్వబడును. సంప్ర: ✆ 8919000070. [B-595845]

■ ప్రముఖ H.P.L సంస్థ నందు రికార్డ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 8,000 సంప్రదించండి : 89777 57873. [P- 926179]

వామనావతారంలో అప్పన్న



వామనావతారంలో దర్శనమిస్తున్న వరాహ లక్ష్మీనృసింహస్వామి

సింహాచలం(పెందుర్తి): సింహగిరిపై జరుగుతున్న రాపత్తు ఉత్సాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం వరాహ లక్ష్మీనృసింహస్వామి వామనావతారంలో దర్శన మిచ్చారు. స్వామివారి ఉత్సవ మూర్తి గోవింద రాజస్వామికి వామ నావతారంచేసి శ్రీదేవి, భూదేవి సమేతంగా పల్లకిలో వేంజేయింపజేశారు. సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధిని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

హుండీ ఆదాయం రూ. 57.85 లక్షలు

వరాహ లక్ష్మీనృసింహస్వామి హుండీ ఆదాయం గడిచిన 13 రోజులకు రూ.57,85,753 వచ్చినట్టు సింహాచల దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్ తెలిపారు. సింహగిరిపై ఆలయ బేడా మండపంలో మంగళవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నగదుతో పాటు 24.180 గ్రాముల బంగారం, 3.480 కిలోల వెండి లభించినట్టు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ఈలెక్కింపులో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జన్మభూమి వద్దు.. మావూరు రావద్దు!

- జన్మభూమిలో ప్రజల ఆగ్రహ జ్వాలలు
- అడగుడుగునా ప్రజాప్రతినిధులకు నిరసన సెగలు
- సమస్యలపై నిలదీస్తారన్న భయంతో వైఎస్సార్‌సీపీ, సీపీఎం నేతల ముందస్తు అరెస్టులు
- జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు

భీమిలి రూరల్ మండలం కాపులుప్పాడ పంచాయతీలో జరిగిన జన్మభూమి-మా వూరు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు





ఎస్‌ఆర్‌పురంలో ఇళ్ల స్థలాలు 'టీడీపీ నాయకులకే ఇచ్చారు..అర్హత ఉన్న మాకు ఇవ్వలేదంటూ' ఎమ్మెల్యే బండారు ఎదుట నిరసన తెలుపుతున్న స్థానికులు

సాక్షి, విశాఖపట్నం :

నాలుగేళ్లుగా ప్రతి జన్మభూమిలోనూ మీకు అర్జీలు ఇస్తూనే ఉన్నాం.. పరిష్కారానికి నోచుకోవడం లేదు. .సమస్యలు పరిష్కరించేంత వరకు 'మా వూరు రావద్దు..మాకీ సభలొద్దు' అంటూ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిటీతో పాటు గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో జన్మభూమి మావూరు సభలు జరిగిన ప్రతి చోట ప్రజల ఆగ్రహ జ్వాలలు మిన్నంటాయి. అడగు డుగునా మంత్రులు, ఎమ్మెల్యేలకు నిరసన సెగలు తగిలాయి. కొన్ని చోట్ల జన్మభూమి సభలను స్థానికులు బహిష్కరిస్తే మరికొన్ని చోట్ల సభలను అడ్డుకుని ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీశారు. మంత్రి గంటా నుంచి గ్రామసర్పంచ్‌ల వరకు ప్రజలనుంచి నిరసనలు ఎదుర్కోక తప్ప లేదు. దీంతో ప్రతి సభను పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించాల్సి దుస్థితి కన్పించింది. మరో వైపు సభల్లో ఎక్కడ నిలదీస్తారో అనే భయంతో వైఎస్సార్‌సీపీ, సీపీఎం ఇతర ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేశారు. సభలు పూర్తయిన తర్వాత వారిని వదిలి పెట్టారు.

గంటాకు తప్పని నిరసన సెగ

5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిరసనలు, నినాదాల ప్రజల ఆగ్రహ ఆవేశాల మధ్య సాగింది. భీమిలి రూరల్ మండలం కాపులుప్పాడ పంచాయతీలో జరిగిన జన్మభూమి– మాఊరు సభలో మంత్రి గంటా తమ ప్రభుత్వ గొప్పలు చెప్పుకునేందుకు యత్నిస్తుండగా.. గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ, జనసేన నాయకుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు, అన్నీ టీడీపీ కార్యకర్తలకే కేటాయిస్తున్నారని, పైగా వారిలో అందరూ ధనికులేనని, పేదలకు ఒక్క సంక్షేమ పథకం కూడా అందడం లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు నిలదీశారు. ఎంపిక చేసిన వారితో పాటు దరఖాస్తు చేసిన వారి పేర్లను కూడా బయట పెట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎరుసు అప్పలకొండరెడ్డి, కోడి బోయిన వరహాలు, దుంప సత్యం అధికారులును ప్రశ్నించారు. దీనిపై గంటా శ్రీనివాసరావు మౌనం వహించారు. గంటా, అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గడిచిన నాలుగు విడతలుగా దరఖాస్తు చేస్తూనే ఉన్నా.. నాకెందుకు పింఛన్ మంజూరు చేయడం లేదో చెప్పాలని కొండపు నరసింహ నేరుగా గంటాను నిలదీశారు. నాలాంటి అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వకుండా ఇలాంటి సభలు నిర్వహిస్తే లాభమేమిటని ప్రశ్నించారు. మీ గొప్పలు మాకొద్దని, మా తిప్పలు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. మరో వైపు నిరసన వ్యక్తం చేస్తారన్న సమాచారంతో కొంతమంది గ్రామస్తులు, వివిధ పార్టీల నేతలను సభకు రానీయకుండా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిపాటి ఉద్రిక్తత చోటు చేసుకుంది. మధురవాడ జడ్సీ సత్యవేణి తదితరులు పాల్గొన్న జన్మభూమి సభలో అరగంట సేపు గందరగోళం జరిగింది. రేషన్ సరుకులు సక్రమంగా అందలేని, తాగునీరు, కాపులుప్పాడ డంపింగ్‌యార్డు కాలుష్యం నుంచి రక్షించాలని గొడవ చేయడంతో అర్ధాంతరంగా సభను ముగించారు. పద్మనాభం మండలం బి.తాళ్ల వలస పంచాయతీలోని వైఎస్సార్‌సీపీకి చెందిన 22 మంది పింఛన్లను జన్మభూమి కమిటీ తొలగించిందని బాధితులు గొడవ చేశారు. ఈ విషయం కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు.

ప్రజలపై బండారు అసహనం

మీరు ఎన్ని చెప్పండి...మీ సమస్యలు విననంటే వినను..ఇది సంక్షేమం...సంతృప్తి సభ మీ సమస్యలు వినడానికి ఇది వేదిక కాదంటూ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వేపగుంటలో జరిగిన జన్మభూమిసభలో స్థానికులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా స్థానిక నాయకులు రాపర్తి కన్నా, యర్రా నాగరాజు తదితరులతో పేదలు గోడు వినిపించేందుకు వెళ్లారు. దీంతో ఆయనలో అసహనం కట్టలు తెంచుకుంది. అంతే బూతు పురాణం లంకించుకుని ప్రజలపై విరుచుకుపడ్డారు. ఒంటికాలుపై లేవడంతో జనం కూడా బిత్తరపోయారు. పోనీ కారెక్కి వెళ్తున్న సమయంలో వేపగుంట–చీమలాపల్లి రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులు తమ గోడు వినిపించే ప్రయత్నం చేసినా పట్టించుకోలేదు.

అధికారులంతా జన్మభూమి జపం

విశాఖ సిటీ : జన్మభూమి మా ఊరు పుణ్యమాని మహా విశాఖ నగర పాలక సంస్థలో మంగళవారం సేవలు అంతంత మాత్రంగానే అందాయి. కార్పొరేషన్ అధికా రులను ఆయా నియోజకవర్గాలకు జన్మభూమి అధి కారులు, సిబ్బందిగా నియమించారు. వీరంతా తమ ప్రాంతాల్లో జరుగుతున్న జన్మభూమి సభలకు హాజరయ్యారు. అదనపు కమిషనర్లను, ఏఎంహెచ్‌ఓలు, ఎస్ ఈలు, ఈఈలు అంతా సభలకే పరిమితమయ్యారు. ఫలితంగా పలు సేవలు నిలిచిపోయాయి. ప్రతి సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ కూడా గత రెండు వారాలుగా నిర్వహించడం లేదు. డిసెంబర్ 25 క్రిస్మస్ కావడం, జనవరి ఒకటో తేదీన నూతన సంవత్సరం కావడంతో గ్రీవెన్స్ నిర్వహించలేదు. దీంతో.. సమస్యలు చెప్పుకోడానికి ప్రధాన కార్యాలయానికి వచ్చిన నగర ప్రజలకు జన్మభూమి సభల కారణంగా చుక్కెదురైంది.

ఫిర్యాదులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి

జన్మభూమిలో ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొదటి రోజు జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమ నిర్వహణ తీరుపై సమీక్షించారు. మండల ప్రత్యేకాధికారుల బృందం విధుల పట్ల అలసత్వం వహించకుండా జాగ్రత్తగా పనిచేయాలన్నారు. గ్రామసభల్లో తీసుకున్న ఫిర్యాదులను ఫారం ఏబీలను ఏ రోజు కారోజు అప్‌లోడ్ చేసి పూర్తి చేయాలన్నారు. ఫొటోలను విలేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో పెట్టాలన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 5వ తేదీన నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరం రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విశాఖ డివిజన్ ప్రత్యేకాధికారి అనురాధ, సీపీవో రామశాస్త్రి, ఎన్‌ఐసీ మూర్తి, పాషా, నియోజకవర్గ ఇన్‌చార్జి అధికారులు పాల్గొన్నారు.

కార్డున్నా సరకుల్లేవు



రేషన్‌కార్డు ఉన్న బయోమెట్రిక్ ద్వారా వేలిముద్ర పడలేదని డిపోలో సరకులు ఇవ్వడం లేదు. 1100కు ఫోన్ చేసినా స్పందన లేదు. అలాగని జన్మభూమి సభకు వచ్చి సమస్య చెబుతామన్నా ఇక్కడా ఎమ్మెల్యే వినలేదు. సంక్షేమ సభ అంటే ఏంటో అర్థం కాలేదు.

– పి.సుబ్బలక్ష్మి, వేపగుంట

పెన్షన్ రావడంలేదు



66 ఏళ్లు వచ్చినా పెన్షన్ ఇవ్వడం లేదు. చాలా సార్లు దరఖాస్తు చేసినా ఇలా జరుగుతుందేంటని అడగడానికి వచ్చాను. మాబాధ వినే పరిస్థితి లేదు. మరి ఎవరికి చెప్పుకోవాలి.

– నాగేటి రాజు, వేపగంట

కాళ్లు పట్టుకున్నా వినలేదు



పట్టాలు, పన్నులతో ఉన్న మా ఇళ్లు రోడ్డు విస్తరణలో దెబ్బతిన్నాయి. నష్టపరిహారం లేదు. ఇళ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం లేదు. బాధ చెప్పుకోడానికి జన్మభూమికి వెళ్లి ఎమ్మెల్యే కాళ్లు పట్టుకున్నా మా బాధ వినలేదు.

–శరగడ రమణమ్మ, వేపగుంట

నేటితో ముగియనున్న సరస్

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్ బుధవారంతో ముగియనుంది.సరస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళా వేదికపై నిర్వహించిన సాం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మంగళవారం సాయంత్రం సినీ సంగీత విభావరి, శాస్త్రీయ నృత్యం, మేజిక్ షో, జానపద నృత్యాలు, నృత్య రూపకాలు ఆద్యంతం అలరించాయి. పెద్దసంఖ్యలో నగరవాసులు కార్యక్రమాలను తిలకించారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించి, విక్రయిస్తున్నారు.



డ్యాన్స్ చేస్తున్న కళాకారిణి

టీ20 విజేత ఈకోర్సా

విశాఖ స్పోర్ట్స్:



విజేత జట్టు

బిజు పట్నాయక్ టీ20 టోర్నీలో ఈకోర్సా జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్స్‌లో జైపూర్ ఏ జట్టు తొమ్మిది వికెట్లకు 110 పరుగులకు ప్రతిగా ఈకోర్సా ఏడు వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకుంది. ఈకోర్సా బౌలర్ మధుసూదన్‌రావు హాట్రిక్‌తో ఆరువికెట్లుతీసి జట్టుకు విజయాన్నందించాడు. జైపూర్‌లో జరిగిన ఈ టోర్నీలో పన్నెండు జట్లు తలపడ్డాయి. జట్టును డీఆర్‌ఎం శరణ్‌మాథూర్ అభినందించారు.

పంచవైష్ణవి క్షేత్రదర్శినికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): మార్గశిర మాసంలో ఒకే రోజు ఐదు వైష్ణవ క్షేత్రాలను దర్శించే విధంగా రూపొందించిన పంచవైష్ణవి క్షేత్ర దర్శనికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుందని రీజనల్ మేనేజర్ జి.సుధీష్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 8 సూపర్ లగ్జరీ బస్సుల్లో 250 మంది భక్తులను ప్యాకేజీ టూర్‌లో పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారని పేర్కొన్నారు. ఈ నెల 6న ఆఖరి శనివారం ద్వారకా బస్టేషన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు (ఈ నెల 7వ తేదీన) ద్వారకాతిరుమల, అంతర్వేది, అప్పన్నపల్లి, ర్యాలీ, అన్నవరం సత్యనారాయణస్వామిని దర్శించుకుని అదే రోజు రాత్రి విశాఖ చేరుకునేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ముందస్తు రిజర్వేషన్‌కు www. apsrtc online. in వెబ్‌సైట్‌లో గానీ ఆర్టీసీ అధీకృత బుకింగ్ ఏజెంట్ వద్ద గానీ, ద్వారకాబస్టేషన్‌లో గానీ టిక్కెట్లు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9959225602, 9177101948 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.



Praja Sankalpa Yaatra


అవ్వకు ఓదార్పు..


భరోసానిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు... అడుగ...

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య ...

"నేను పుట్టు గుడ్డివాడిని. జ... కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న... తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ... సామి గొంతు వింటే సాలనుకున్నా... నాడు. నాతో మాట్లాడినాడు. నా బ... ఇంతకన్నా ఏం కావాలి సామీ.." అ... చెందిన దేశయ్య తన సంతోషాన్ని ... తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు... నేత కోసం ఎదురు చూస్తున్నాడు... హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు... ఆనందానికి లోనయ్యారు.



దంపప్పను స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి





లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..

కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

• ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

• మమతానురాగం



జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

సంతోషం!



నాల బాధల్ని తెలుసు వస్తా ఉండాడని డలేను. కనీసం ఆ . కానీ అన్న నన్ను తాకి గోగులు అడిగినాడు. అంటూ వాల్మీకిపురానికి వ్యక్తంచేశారు. ఆయన పక్కన నిలబడి జన ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని

పరిహారం ఇవ్వలేదన్నా



‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఊరి చివరనే పూరిపాకలు



‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

పిచ్ మే సవాల్



- నేటి నుంచి ఏయూలో క్రికెట్ సంబరం
- పాతికేళ్ల విరామం తర్వాత నిర్వహణ
- పాల్గొనున్న 98 సౌత్ జోన్ జట్లు
- 10 వేదికల్లో జరగనున్న పోటీలు

విశాఖ స్పోర్ట్స్: పాతికేళ్ల విరామం అనంతరం ఆంధ్ర విశ్వ కళాపరిషత్ దక్షిణ మండలంలోని అంతర్ వర్సిటీల మెన్ క్రికెట్ పోటీలకు ఆతిథ్యమిస్తోంది. బుధవారం నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు జరగనుండగా.. సౌత్‌జోన్‌లోని 98 జట్లు నాలుగు పూల్స్‌లో తలపడనున్నాయి. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ పోటీల నిర్వహణ ఏయూలో నిర్వహించేందుకు పచ్చ జెండా ఊపింది. ఈ టోర్నీలో ఫైనల్స్‌కు చేరిన రెండు జట్లకు ఆల్ ఇండియా అంతర్ వర్సిటీ మెన్ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హత కల్పించనున్నారు. సౌత్‌జోన్ విజేతగా నిలిచిన జట్టు బీసీసీఐ నిర్వహించే ఆల్ ఇండియా విజ్జీ ట్రోఫీలో ఆడేందుకు అర్హత సాధిస్తుంది.

ఇండియన్ వర్సిటీ సంఘం పర్యవేక్షణలో 1982లో ఏయూలో తొలిసారిగా ఈ పోటీలు నిర్వహించారు. పదేళ్ల తర్వాత(1992)లో మరోసారి సౌత్ జోన్ అంతర్ వర్సిటీల మెన్ క్రికెట్ జరిగింది. 25 ఏళ్ల తర్వాత ఈ ఏడాది ఏయూలో ఈ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, రఘు ఇంజినీరింగ్ కళాశాల అధినేత కె.రఘు, ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి విజయ్‌మోహన్ పాల్గొన్నారు.

చెన్నైదే హవా

గతేడాది జరిగిన దక్షిణ మండల అంతర్ వర్సిటీ క్రికెట్ టోర్నీలో చెన్నైకు చెందిన యూనివర్సిటీలదే హవా సాగింది. సెమీస్‌కు చేరిన నాలుగు జట్లలో మూడు చెన్నైకు చెందిన వర్సిటీలే కాగా.. నాలుగోది హైదరాబాద్‌కు చెందిన జేఎన్‌టీయూ. విజేతగా హిందూస్థాన్ వర్సిటీ నిలిచింది. గతేడాది సెమీస్‌కు చేరిన నాలుగు జట్లు ఈ ఏడాది నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో ఆయా పూల్స్‌లో ఆడనున్నాయి. హిందూస్థాన్ వర్సిటీ డి పూల్‌లో ఆడనుండగా.. అదే పూల్‌లో ఆతిథ్య జట్టు ఆంధ్రా యూనివర్సిటీ ఉంది.

వేదికలివే...

98 జట్లు తలపడనున్న ఈ టోర్నీ విశాఖలోని పది వేదికల్లో జరగనుంది. టోర్నీకి ప్రధాన స్పాన్సర్స్‌గా ఉన్న రఘు ఇంజినీరింగ్ కళాశాల, దాకమర్రితో పాటు ఎంవీజీఆర్ కళాశాల, విజ్జీ స్టేడియం, జేఎన్‌టీయూకే, ఎంఆర్ కళాశాల, గీతం వర్సిటీ, రైల్వే స్టేడియం, పోర్ట్ స్టేడియంలతో పాటు స్టీల్‌ప్లాంట్‌లోని రెండు మైదానాల్లో ఈ పోటీలు జరగనున్నాయి. బుధవారం ఉదయం రఘు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రారంభ కార్యక్రమం, మధ్యాహ్నం నుంచి పోటీలు జరుగుతాయి. 9న ప్రీ క్వార్టర్స్, 10న క్వార్టర్స్, 11న సెమీస్, 12న ఫైనల్స్ జరగనున్నాయి. ప్రీక్వార్టర్స్ వరకు ఇన్నింగ్స్‌కు 25 ఓవర్లు కాగా, క్వార్టర్స్ నుంచి ఇన్నింగ్స్‌కు 50 ఓవర్లగా మ్యాచ్‌లు సాగనున్నాయి. మ్యాచ్‌లను మ్యాట్, టర్ఫ్ వికెట్‌పై నిర్వహిస్తామని ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి విజయ్‌మోహన్ తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో హెల్ప్ డెస్క్

ఏయూ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో పాల్గొంటున్న 30 జట్లకు రఘు విద్యా సంస్థల్లో, 16 జట్లకు స్టీల్‌ప్లాంట్‌లో, 52 జట్లకు ఏయూలో వసతి కల్పించాం. ఈ మీట్ నిర్వహణకు దాదాపు రూ. 20 లక్షల వరకు వ్యయం కానుంది. నిర్వాహణ సజావుగా సాగేందుకు వంద మంది వలంటీర్లను నియమించాం. జట్టు సభ్యులను వేదిక వద్దకు తీసుకువెళ్లేందుకు 20 బస్సులను ఏర్పాటు చేశాం. రైల్వే స్టేషన్‌లో సౌత్‌జోన్‌లోని యూనివర్సిటీల నుంచి వచ్చే ఆటగాళ్లకు దిశా నిర్దేశం చేసేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశాం. **– జి.నాగేశ్వరరావు, ఏయూ వీసీ**



మాట్లాడుతున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు

ముదురుతున్న 'ఫుట్‌బాల్' వివాదం

అధ్యక్షుడికి కార్యదర్శి షోకాజ్ నోటీస్

విశాఖ స్పోర్ట్స్:

జిల్లా, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘాల్లో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణకు కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు షోకాజ్ నోటీసులు పంపారు. వివరాలివి.

రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘంలోని ఇద్దరు ప్రధాన వ్యక్తుల మధ్య ఈ పోరు రాజుకుంది. గోపాలకృష్ణ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని, నిధులను దుర్వినియోగం చేస్తున్నారంటూ కార్యదర్శి ఆరోపిస్తున్నారు. గతేడాది డిసెంబర్ 12న నెల్లూరులో సమావేశంలో గోపాలకృష్ణకు వివరణ ఇవ్వాలంటూ నోటీస్ ఇచ్చారు. ఆల్ ఇండియా ఫుట్‌బాల్ సంఘం ఆదేశాలకు అనుగుణంగా అంతర జిల్లాల టోర్నీ పోటీలు జరుగుతాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణా జిల్లా మైలవరంలో ఏపీఎఫ్‌ఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇదిలా ఉండగా విశాఖలో బుధవారం నుంచి రాష్ట్ర అంతర జిల్లాల ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో గోపాలకృష్ణ అధ్యక్షుడిగా ఏర్పడిన జిల్లా సంఘం చెల్లదంటూ ప్రత్యర్థి వర్గం రఘురామ్ ధ్వజమెత్తారు. కోర్టులో ఈ విషయం పెండింగ్‌లో ఉంటే జిల్లా సంఘాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని, ఇది కోర్టు ధిక్కార నేరానికి పాల్పడినట్టేనని ప్రకటన విడుదల చేశారు. దీనిపై కలెక్టర్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

రమాదేవికి సావిత్రీబాయ్ ఫూలే అవార్డు



రమాదేవి

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మక సావిత్రీబాయ్ ఫూలే మహిళా స్కూల్ అసిస్టెంట్ అవార్డుకు వై.రమాదేవి ఎన్నికయ్యారు. రాయవరం మండలం, పెట్టుగొల్లపల్లి ఎంపీయూపీ పాఠశాలలో రమాదేవి స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. విశాఖ జిల్లా నుంచి ఆమె పురస్కారం అందుకోనున్నారు. బుధవారం ఉదయం ఆంధ్ర విశ్వ విద్యాలయం కాన్వొకేషన్ మందిరంలో సర్వశిక్ష అభియాన్ నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని రమాదేవి స్వీకరిస్తారు.

జాతీయ భావనతో ముందుకు సాగుదాం

వీసీ నాగేశ్వరరావు



విజేతలతో వీసీ నాగేశ్వరరావు, తదితరులు



జానపద నృత్యం



విద్యార్థిని శాస్త్రీయ నృత్య విన్యాసం

ఏయూక్యాంపస్(విశాఖ తూర్పు): యువత జాతీయ భావనతో ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏయూ టీఎల్ఎన్ సభా మందిరంలో మంగళవారం నిర్వహించిన జాతీయ సేవా పథకం విశ్వ విద్యాలయం స్థాయి యువజనోత్సవాల ముగింపులో ఆయన మాట్లాడారు. దేశ ప్రగతి, వికాసం లక్ష్యంగా యువత పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దాలని, ఇందులో యువత భాగస్వాములు కావాలన్నారు. విద్యతో పాటు కళలు, సహపాఠ్య కార్యక్రమాలకు తగిన ప్రాధాన్యమివ్వాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నాయకత్వం, సేవా రంగాల్లో యువత ముందుండాలన్నారు. ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయత్రీ దేవి మాట్లాడుతూ సమైక్యతను చిహ్నంగా ఎన్ఎస్ఎస్ నిలుస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్.డి.సంపత్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, విజయనగరం పీవో సూర్యనారాయణ, ప్రోగ్రామ్ అధికారులు, విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన వలంటీర్లు పాల్గొన్నారు. వక్తృత్వం, వ్యాసరచన, వాదం–ప్రతివాదం, పద్యరచన, చిత్రలేఖనం, క్విజ్, ముగ్గులు, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, గానం, నృత్యం, బృంద నృత్యం, వాయిద్యం విభాగాల్లో పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

అలరిస్తున్న వస్త్ర ప్రదర్శన

- శిల్పారామంలో ఈ నెల 5 వరకు నిర్వహణ
- కొలువుదీరిన సంప్రదాయ, ఖాదీ వస్త్రాలు
- తక్కువ ధరకే బెంగాల్ కాటన్, సిల్క్ చీరలు



నెల రోజుల పాటు మగ్గంపై తయారు చేసిన జాంధానీ చీర



అందాలొలికే బెనారస్ చీర

పీఎంపాలెం: కేంద్ర ప్రభుత్వ సహకారంతో శిల్పారామం(జాతర)లో గత నెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న అఖిలా భారత చేనేత వస్త్ర మేళాకు అపూర్వ స్పందన లభిస్తోంది. ఈ మేళాలో దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో తయారైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నారు. రూ.10 విలువ చేసే చేతి రుమాలు మొదలుకుని బెంగాల్ కాటన్, సిల్క్, ఛందేరి జాంధానీ వస్త్రాలు ఇక్కడ లభిస్తున్నాయి. పశ్చిమ బంగాలోని బుర్ధ్వాన్ జిల్లాలో టస్సార్ సిల్క్ మగ్గంపై తయారు చేసిన జాంధానీ చీరలు, కాంతా సిల్క్, ప్రింటెడ్ చీరల అమ్మకాలకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. రూ.1200 నుంచి రూ.4,500లకు లభించే ఈ చీరలు కేవలం 500 గ్రాముల కంటే తక్కువ బరువు ఉంటాయి. మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్ జిల్లా ఛందేరిలో పట్టు నూలుతో మగ్గంపై తయారు చేసిన చీరలు, వారణాసి వస్త్రాల కొనుగోలుకు స్థానికులు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రత్యేక స్టాల్‌లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బాగ్‌పాట్ జిల్లా కేతాడలో తయారయ్యే బెడ్ షీట్లను విక్రయిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో రూపొదిద్దుకున్న ఖాదీ, మాస్టర్ ఖాదీ, లెనిన్ ఖాదీ, సిల్క్ ఖాదీలతో తయారు చేసిన కుర్తాలు, చొక్కాలు ఇక్కడ రూ.200 నుంచి రూ. 2 వేల ధరల్లో లభిస్తున్నాయి. వీటితో పాటు చాలా రకాల వస్త్రాలు ప్రత్యేకించి స్టాళ్లలో అమ్మకాలు జరుపుతున్నారు.



శిల్పారామంలో కొనసాగుతున్న వస్త్ర ప్రదర్శన

ఇది రెండోసారి



శిల్పారామంలో 2016లో అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశాం. సుమారు రూ.70 లక్షల వరకు వ్యాపారం జరిగింది. గత నెల 22వ తేదీన ప్రారంభమైన ఈ మేళా ఈ నెల 5వ తేదీ వరకు సాగుతుంది. స్టాళ్ల నిర్వాహకులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నాం.

– శివప్రసాదరెడ్డి, ఏవో, శిల్పారామం



ఇక భారం తగ్గినట్లే : సీతమ్మధార అర్బన్ మండల కార్యాలయం

తగ్గనున్న ఒత్తిడి

ఇప్పటి వరకు అర్బన్ పరిధిలో పాలన సీతమ్మధార తహసీల్దారు కార్యాలయం ద్వారా సాగేది. నగర పరిధిలోని 15 లక్షలకు పైగా జనాభాకు ఒకే తహసీల్దారు కార్యాలయం ఉండేది. సాధారణంగా రెండు లక్షల మంది జనాభాకు ఒకటి తప్పనిసరి, దీంతో రెండు దశాబ్దాలుగా కొత్త కార్యాలయాల ఏర్పాటు ప్రతిపాదన నలుగుతోంది. ఎట్టకేలకు గత నెల 16న క్యాబినెట్ ఆమోదముద్ర లభించింది.

విశాఖ అర్బన్ 4 మండలాలు

- జీవో జారీ చేసిన ప్రభుత్వం
- రెండు రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్
- అభ్యంతరాల స్వీకరణకు నెల గడువు
- ఫిబ్రవరిలో కొత్త మండలాల ఏర్పాటు

సాక్షి, విశాఖపట్నం:

మండలాల పునర్విభజన ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. విశాఖ సిటీని నాలుగు మండలాలుగా విభజిస్తూ గత నెల 16వ తేదీన క్యాబినెట్ ఆమోదం తెలపగా, మంగళవారం ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త మండలాల ఏర్పాటుతో నగర పరిధిలోని రెవెన్యూ అధికారులకు ఒత్తిడి తగ్గనుంది.

జిల్లా ఇక 46 మండలాలు

విశాఖ జిల్లా ఇకపై 46 మండలాలుగా విస్తరించనుంది. గతంలో విశాఖలో అర్బన్ మండలంతో కలిపి 43 మండలాలుండగా, ఇప్పుడు ఈ సంఖ్య 46కి చేరింది. కొత్త మండలాల ఏర్పాటుపై ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ డాక్టర్ మన్మోహన్‌సింగ్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

వచ్చే నెలలో ఏర్పాటు

ఈ జీవో ఆధారంగా రానున్న రెండు మూడు రోజుల్లో కొత్త మండలాల ఏర్పాటుపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. కొత్త మండలాలు, వాటి పరిధులు పేర్కొంటూ జారీ కానున్న ఈ గెజిట్‌లో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇందుకోసం నెల రోజులు గడువు ఇస్తారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు వస్తే వాటికనుగుణంగా కొత్త మండలాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేస్తారు. చెప్పుకోతగ్గ స్థాయిలో అభ్యంతరాలు రాకపోతే నెల రోజుల తర్వాత కొత్త మండలాల ఏర్పాటుపై తుది ఉత్తర్వులు జారీ చేయనున్నారు. ఆ వెంటనే మండల కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన పోస్టుల నియామకం చేపడతారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

కొత్త మండలాల జీవో

క్రమసంఖ్య	మండలం	పరిధి	జనాభా
1	సీతమ్మధార	అల్లిపురం ఎక్స్‌టెన్షన్ వార్డు, రేసపువానిపాలెం, దొండపర్తి, మద్దిలపాలెం, వెంకోజీపాలెం, చినవాల్తేరు	3,73, 621
2	మహారాణిపేట	మహారాణిపేట, అల్లిపురం, మార్కెట్, చెంగల్రావుపేట, శివాలయం, సీతారామ స్వామి ఆలయం, పోర్టు, గోదారి, వాల్తేరు వార్డులు	3,81,914
3	గోపాలపట్నం	మర్రిపాలెం, మాధవధార, బుచ్చిరాజుపాలెం, కంచరపాలెం వార్డు, విలేజ్, కప్పరాడ, వెంకటాపురం, గోపాలపట్నం	4,69,705
4	ములగాడ	మల్కాపురం, ములగాడ, గుల్లలపాలెం	1,71,515

సిబ్బంది కేటాయింపు ఇలా..

ఒక్కో కార్యాలయానికి ఒక తహసీల్దార్, ఒక డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఒక టైపిస్టును నియమించనున్నారు. ప్రస్తుత సీతమ్మధార మండల పరిధిలో ఉన్న వీఆర్వో, వీఆర్ఏలను నాలుగు మండలాలకు సర్దుబాటు చేస్తారు.ఆ విధంగా మండలానికి ముగ్గురు లేదా నలుగురు చొప్పున కేటాయించనున్నా రు.

పేదరోగి ప్రాణాలు కాపాడారు

- కేజీహెచ్‌లో అరుదైన శస్త్రచికిత్స
- వైద్యబృందం కృషితో నిలకడగా ఆరోగ్యం



శస్త్రచికిత్స చేసిన వైద్య బృందం, (అంతర చిత్రం) ఆపరేషన్ అనంతరం రోగి దేముడు

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణం): కేజీహెచ్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి పేద రోగి ప్రాణాలను కాపాడారు. నర్సీపట్నానికి చెందిన కె.దేముడు (40) చాలాకాలంగా రక్తనాళాలలో (సిరలు) రక్తం గడ్డ కట్టుకుపోయే వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య సేవల నిమిత్తం గతేడాది డిసెంబరు నెలలో కేజీహెచ్‌లోని సీటీవీఎస్ వార్డ్‌లో చేరాడు. వైద్యులు పరిశీలించి రక్తనాళాల్లో గడ్డ కట్టిన రక్తంలో కొంత భాగం ఊపిరితిత్తుల్లో చేరడం వల్ల ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందని గుర్తించారు. గత నెల 22న గుండె శస్త్ర చికిత్స నిపుణుల సహాయంతో దేముడికి ఆపరేషన్ నిర్వహించారు. మెడ నరాల ద్వారా ఐవీఎస్ ఫిల్టర్‌ను ఊపిరితిత్తుల వద్దకు పంపారు. ఈ ఫిల్టర్ గడ్డకట్టిన రక్తం ఊపిరితుత్తులలోకి చేరకుండా అడ్డుకుంటుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.2లక్షల వ్యయంతో చేసే ఈ శస్త్రచికిత్సను కేజీహెచ్‌లో ఉచితంగా చేశారు. శస్త్ర చికిత్సలో సీటీవీఎస్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ టి.నారాయణరావు, కార్డియాలజీ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లాది శ్రీనివాసరావు, కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. వెంకటాచలం, అసిస్టెంట్ ప్రొఫెసర్లు (సీటీవీఎస్) డాక్టర్ ఎల్. హరివదన్, డాక్టర్ కె.మనిత, (అనస్థీషియా) డాక్టర్ పి.సతీష్‌కుమార్, (కార్డియాలజీ) డాక్టర్ హేమామాలిని పాల్గొన్నారు.

ప్రత్యేక రైలు మరో రెండు నెలలు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తరం):

సికింద్రాబాద్–గౌహతి–సికింద్రాబాద్ (07149/07150)ల మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలును మరో రెండు నెలలు పొడిగించినట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ డీసీఎం జి.సునిల్‌కుమార్ తెలిపారు.

- సికింద్రాబాద్ – గౌహతి(07149) ప్రత్యేక రైలు ప్రతీ శుక్రవారం సికింద్రాబాద్‌లో ఉదయం 7.30 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 8.35గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడి నుంచి 8.55గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 8.45గంటలకు గౌహతి చేరుకుంటుంది. ఈ విధంగా జనవరి 5వ తేదీ నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు నడుస్తుంది.
- తిరుగు ప్రయాణంలో గౌహతిలో(07150) ప్రతీ సోమవారం ఉదయం 5.25 గంటలకు బయల్దేరి మంగళవారం సాయంత్రం 5.15గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడి నుంచి సాయంత్రం 5.35 గంటలకు బయల్దేరి బుధవారం ఉదయం 9.15గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ విధంగా జనవరి 8వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నడుస్తుంది.

ఈ ప్రత్యేక రైలు విజయవాడ, అనకాపల్లి, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, కామాఖ్య స్టేషన్‌లలో ఆగుతుందని డీసీఎం వివరించారు.

లేఅవుట్ల క్రమబద్ధీకరణ గడువు పెంపు

మార్చి 31 వరకు అవకాశం

పెదవాల్తేరు(విశాఖతూర్పు):

లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గడువు మరో మూడు నెలలు పొడిగిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎల్ఆర్ఎస్ గడువు ఈ ఏడాది మార్చి 31వరకు పొడిగించినట్లయింది. వుడా పరిధిలో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) గడువు వాస్తవానికి గతేడాది డిసెంబర్ 31తో పూర్తయింది. దరఖాస్తుదారుల నుంచి ఆశించిన స్పందన రాకపోవడంతో వుడా మిన్నకుండిపోయింది. ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్‌లు ఈ ఏడాది మార్చి 31లోపు పూర్తి చేసేందుకు ప్రజలకు అవకాశం ఇస్తున్నట్లు పట్టణ, పురపాలక అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి కరికల వలనన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో దరఖాస్తుదారులకు గడువు పొడిగించిన సమాచారం ఇస్తామని వుడా చీఫ్ అర్బన్ ప్లానర్ భవానీశంకర్ తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న 4,632 దరఖాస్తుల్లో గత అక్టోబర్ 30 నాటికి 488 పూర్తి చేయగా.. ముందుగా సూచించిన గడువు తేదీ నాటికి 510 ప్రొసీడింగ్స్ పూర్తి చేశామని వివరించారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణకు మూడు నెలల గడువు పెంచడంతో అధికారులు సమాయత్తమయ్యారు. ఎల్ఆర్ఎస్ గడువు పెంపుతో వుడాకు ఆదాయం గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువును దఫదఫాలుగా పొడిగిస్తూ వస్తోంది. ఈ పథకం 2007లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత పది సంవత్సరాలుగా ఈ పథకం గడువును పొడిగిస్తూ రావడం విశేషం.

వరుణ్ జేసీబీలో రికార్డుస్థాయి అమ్మకాలు

పెదవాల్తేరు(విశాఖతూర్పు):

వరుణ్ జేసీబీ విక్రయాలలో రికార్డు సాధించింది. గతేడాది 712 జేసీబీ మిషన్లు విక్రయించి రికార్డు సాధించడంపై వరుణ్ జేసీబీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ 2017 సంవత్సరంలో బ్యాక్‌హో లోడర్స్ 620, హెవీ లైన్ మిషన్లు 92 విక్రయించామన్నారు. దీంతో వరుణ్ జేసీబీ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు సాధించామని తెలిపారు. వరుణ్ జేసీబీని ఆదరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు రికార్డు అమ్మకాల విజయోత్సవాలలో భాగంగా ఆయన కేక్ కట్ చేసి సిబ్బందికి అందజేశారు.



కేక్ కట్ చేస్తున్న వరుణ్ జేసీబీ ఈడీ వినోద్‌కుమార్

వైద్యరంగంలో రాజకీయ జోక్యమా?

- ఐఎంఏ ప్రతినిధుల ఆగ్రహం
- ఎన్ఎంఏ రద్దుకు డిమాండ్
- కేజీహెచ్ వద్ద నిరసన



కేజీహెచ్ ఆవరణలో నిరసన తెలుపుతున్న ఐఎంఏ విశాఖ ప్రతినిధులు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం): వైద్యరంగంలో రాజకీయ జోక్యానికి అవకాశం కల్పిస్తూ ఏర్పాటు చేసిన నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం – 2017 (ఎన్ఎంఏ)ను వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎం ఏ) పిలుపు మేరకు కేజీహెచ్ వైద్యులు మంగళవారం నిరసన తెలియజేశారు. అనంతరం ర్యాలీగా ఆంధ్ర వైద్య కళాశాల వరకు వెళ్లి ఏఎంసీ ప్రిన్సిపాల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

మెడికల్ కౌన్సిల్ రద్దు సరికాదు

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుల్లో కొందరు అవినీతికి పాల్పడుతున్నారనే సాకుతో మెడికల్ కౌన్సిల్‌నే రద్దు చేయడం సరికాదని ఐఎంఏ విశాఖ ప్రతినిధులు అన్నారు. ప్రస్తుతం తీసుకువచ్చిన ఎన్ఎంఏలో 28 మంది సభ్యులుంటారని, వారిలో కేవలం ఐదుగురే వైద్యులు కాగా మిగిలిన వారు ఐఏఎస్ అధికారులు, రాజకీయ నాయకులు ఉంటారన్నారు. వీరికి వైద్యరంగంపై ఎటువంటి అవగాహన ఉండదన్నారు.

బ్రిడ్జి కోర్సులతో అల్లోపతి వైద్యమా?

జనాభాకు సరిపడినంత వైద్యులు లేరని హోమియో, ఆయుర్వేద వైద్యులకు 6 నెలల నుంచి ఏడాది కాలం బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తామని, వారు ఎంబీబీఎస్ వైద్యుల్లా అల్లోపతి వైద్యం చేయవచ్చని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదం అన్నారు.

వైద్య విద్యార్థులకు గడ్డుకాలం

ఎన్ఎంఏ వల్ల దేశంలోని వైద్య విద్యార్థులు భవిష్యత్తు కోల్పోనున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ వైద్యులు మన దేశంలో సేవలు అందించేందుకు కేంద్రం అనుమతి తీసుకోవాలని, కానీ ఎన్ఎంఏ వల్ల ఎటువంటి అనుమతులు లేకుండానే వైద్యసేవలు అందించవచ్చన్నారు. విదేశాల్లో చదువుకున్న వైద్య విద్యార్థులకు గతంలో మెడికల్ కౌన్సిల్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించేదని, దీన్ని ఎత్తివేయడం సరికాదన్నారు. ప్రైవేట్ వైద్యకళాశాలల్లో ఇప్పటి వరకు ఉన్న 15శాతం సీట్ల మేనేజ్‌మెంట్ కోటాను 60శాతానికి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోనుందని, దీనివల్ల సామాన్యులకు వైద్యవిద్య దూరం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కౌన్సిల్ రద్దు నిర్ణయాన్ని మార్చుకోకుంటే భవిష్యత్తులో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ విశాఖ కార్యదర్శి డాక్టర్ మల్లాది ఎస్.శర్మ, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎంవీ విజయశేఖర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.ఎ.రమణి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎం.పి.జగదీష్, సభ్యులు డాక్టర్ ఎల్.కల్యాణ్‌ప్రసాద్, డాక్టర్ ఐ.వాణి, ఏపీ నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ కృష్ణస్వామి,అధిక సంఖ్యలో జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.



నిరసనలు..నిలదీతలు

తొలి రోజు జన్మభూమి - మా వూరు సభలు నిరసనలు.. నిలదీతలతో హోరెత్తాయి. సమస్యలపై ప్రజలు అధికారులను నిలదీశారు. అర్హత ఉన్నా పింఛన్,రేషన్ కార్డులు, ఇళ్ల బిల్లులు చెల్లించలేని వారు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. భీమిలి రూరల్ మండలంలో మంత్రి గంటాకు నిలదీత తప్పలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసి శాంతిప జేశారు. తాళ్లవలసలో పింఛన్లు తొలగించడంపై వృద్ధులు అధికారులను నిలదీశారు.


చేపలుప్పాడలో అర్జీలు ఇవ్వడానికి వస్తున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

- జన్మభూమి సభలో సమస్యలు ఏకరువు
- మంత్రి గంటాను నిలదీసిన ప్రజలు
- జన్మభూమి కమిటీల ఆగడాలపై నిలదీతలు

కొమ్మాది : భీమిలి రూరల్ మండలం కాపులుప్పాడ పంచాయతీలో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు సభ రసాభాసగా మారింది. అర్హులకు పథకాలు అందడం లేదని నిలదీశారు. మండల అభివృద్ధి అధికారి హరిప్రసాద్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రతి నిరుపేద ఏడాదికి లక్ష రూపాయలు తక్కువ కాకుండా లబ్ధి పొందుతున్నారన్నారు.తనకు 70 ఏళ్లు వచ్చినా పింఛన్ మంజూరు చేయలేదని వృద్ధుడు వాపోయాడు. ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పడంల్లొక్కసారిగా పేద ప్రజలు, వైఎస్సార్‌సీపీ, జనసేన నాయకులు తిరగబడ్డారు. పింఛన్లు రేషన్ కార్డులు, గృహాలు, అన్ని టీడీపీ వర్గానికి చెందుతున్నాయని, ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్‌లో పేదవాడికి ఎక్కడ స్థానం కల్పించ లేదని నిలదీశారు. నమోదు చేసుకున్న పేర్లన్నీ సభా ప్రాంగణంలో బయట పెట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎరుసు అప్పలకొండరెడ్డి, కోడిబోయిన వరహాలు, దుంప సత్యం అధికారులును ప్రశ్నించారు. దీనిపై గంటా శ్రీనివాస్ మౌనం వహించారు.

పోలీసుల హడావుడి


పింఛన్లు తొలగించడంపై అధికారులను నిలదీస్తున్న వృద్ధులు

జన్మభూమి కార్యక్రమం పోలీసుల బందోబస్తు మధ్య నిర్వహించారు. మంత్రి గంటాను కలసి సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పించకుండా పోలీసులు చుట్టు ముట్టడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. భీమిలి జనసేన కోఆర్డినేటర్ వేముల ఈశ్వర్ మంత్రి వద్దకు సమస్యలు విన్నవించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.దీంతో గందరగోళం నెలకొంది. కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి వైవీ అనురాధ, డి.ఆర్.డి.ఎ.పీడీ సత్యసాయి శ్రీనివాస్, ఎంపీపీ కృష్ణవేణి, జెడ్పీటీసీ సరగడ అప్పారావు పాల్గొన్నారు. చేపలుప్పాడలో తహసీల్దార్ గంగాధర్ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు.

పింఛన్ల తొలగింపుపై ఆగ్రహం

పద్మనాభం: పింఛన్ల తొలగింపు, తాగు నీటి సమస్యపై వృద్ధులు, ప్రజలు జన్మభూమి సభల్లో మండి పడ్డారు. బి.తాళ్లవలస, నేరేళ్లవలస, రేవిడి గ్రామ పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి సభలు జరిగాయి. బి.తాళ్లవలసలో వైఎస్సార్ సీపీకి చెందిన 22 మంది తమ ఫించన్లను జన్మభూమి కమిటీ సభ్యులు తొలగించారని మండిపడ్డారు. దీంతో జన్మభూమి కమిటీ సభ్యులు, సర్పంచ్ చందక శ్రీను మధ్య వాగ్వాదం జరిగింది. ఏడాదిన్నర నుంచి తాగు నీటికి అవస్థలు పడుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని నేరేళ్ల వలసలోఎస్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. కొయ్యపేటలో ఏడాది నుంచి నీరు సరఫరా కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ కె.పద్మ, జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ప్రత్యేక అధికారి డి.నాగేశ్వరరావు, ఎంపీడీవోనిర్మలాదేవి, తహసీల్దార్ కె.రమాదేవి పాల్గొన్నారు.

ఆనందపురం : బోనిలో ఎంపీడీవో బి.అరుణశ్రీ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. బోని ఎంపీటీసీ సభ్యుడు బోని అప్పల నాయుడు మాట్లాడుతూ బోని ఇనాం గ్రామంగా ఉండి పోవడంతో రైతులు ఎలాంటి ప్రయోజనాలు పొందలేక పోతున్నారని.. భూ సర్వే చేసిన అధికారులు పట్టించుకోలేదన్నారు.సర్పంచ్ ఎస్.సత్యవర ప్రసాద్‌రావు మాట్లాడుతూ బోని గోస్తనీ వాటర్ వర్క్స్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈవిషయమై భీమిలి మార్కెట్ కమిటీ చైర్మెన్ కోరాడ నాగభూషణరావు మాట్లాడుతూ బోని రోడ్డుని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టడానికి రూ.90 లక్షలు మంజూరయ్యాయన్నారు. పెద్దిపాలెంలో జరిగిన కార్యక్రమంలో జేసీ-2 సిరి, ఆర్డీవో వెంకటేశ్వరరావు, తహసీల్దారు కె.వి.ఈశ్వరరావు , ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ఎంపీపీ మీసాల సత్యనారాయణ, సర్పంచ్ మరుపిళ్ల పద్మజ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

తగరపువలస: తగరపువలస శాఖ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా ఉపాధ్యక్షుడు చిప్పాడ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. నూతన అధ్యక్షుడిగా చిప్పాడ శంకరరావు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా శిలారపు పైడిరాజు, ప్రధానకార్యదర్శిగా అలుగోలు సూర్యప్రకాశరావు, సహాయ కార్యదర్శిగా పట్నాల హేమకిషోర్, కోశాధికారిగా చిప్పాడ వెంకట అప్పలరాజులను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చిప్పాడ సూర్యనారాయణ కొనసాగనున్నారు. కార్యవర్గసభ్యులుగా తాటితూరు పోతురాజు, అలుగోలు శ్రీనివాసరావు, చిప్పాడ ఈశ్వరరావు, గోవాడ సత్తిబాబు, శిలారపు నాగార్జున, సలహా సంఘ సభ్యులుగా చిప్పాడ వెంకటరావు, శిలారపు శ్రీనివాసరావు, చిప్పాడ త్రినాథరావు, గోవాడ సూర్యనారాయణ నియమితులయ్యారు.

గర్భిణులకు సీమంతాలు


సీమంతాలు చేస్తున్న ఎంపీపీ పద్మ

పద్మనాభం: మండలంలోని రెండు గ్రామాల్లో మంగళవారం గర్భిణులకు సీమంతాలు చేశారు. బి.తాళ్లవలస, నేరేళ్లవలస గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కె.పద్మ , తహసీల్దార్ కె.రమాదేవి, మాజీ ఎంపీపీ కె.లీలావతి పాల్గొన్నారు.

అనిట్స్‌లో ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై శిక్షణ


శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

తగరపువలస: రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సంగివలస అనిట్స్ కళాశాలకు చెందిన ఈసీఈ, ఐ. ఇ. టి.ఇ విభాగాలు సంయుక్తంగా మూడురోజుల పాటు నిర్వహించనున్న ఎంబెడెడ్ సిస్టమ్స్ (ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్) శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమయింది. ప్రిన్సిపాల్ టి.వి.హనుమంతరావు మాట్లాడుతూ కంప్యూటర్ వ్యవస్థలో ఎంతో కీలకమైన మైక్రో కంట్రోలర్స్, ఆర్డినో పరికరాలపై ప్రాథమిక శిక్షణ విద్యార్థులకు ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ రాజ్యలక్ష్మి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచి నిపుణులు ఎస్.మురళీ కృష్ణ, నాగరాజు, మహీధర్, జుబీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ

తగరపువలస: భీమి లి మండలం మజ్జివలస జెడ్పీహైస్కూల్‌లోని 334 మంది విద్యార్థులకు మంగళవారం ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు ఆర్.విజయకుమారి పండ్లు, స్వీట్లు పంపి ణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గాడు పైడిరాజు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మాణాలు సరికాదు : ఆర్ఐ

పీఎంపాలెం: విశాఖ రూరల్ మండలం పరదేశిపాలెం రెవెన్యూ గ్రామంలోని మారికవలస తుపాను బిల్డింగ్ వెనుక గల వివాదాస్పద భూములను చినగదిలి మండల ఆర్ఐ రాంబాయి పరిశీలించారు. ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని మహేష్ ఫిర్యాదు ఇవ్వడంతో వాస్తవ పరిస్థితులు పరిశీలించారు. పరదేశిపాలెం సర్వే నంబరు 173లో కొన్ని ఇళ్లకు పట్టాలు మంజూరు అయిన కారణంగా రోడ్డు నిర్మాణం చేసుకోవచ్చునని అన్నారు. 174లోని డీ ఫారం భూమి వివాదంలో ఉన్న కారణంగా ఇందులో రోడ్డు నిర్మాణాలు చేపట్టరాదని స్పష్టం చేశారు.

బతుకులకు భరోసా కరువు

- సమస్యలు ఏకరువు పెట్టిన కే 3 కాలనీవాసులు
- రచ్చబండ, పల్లెనిద్రకు విశేష స్పందన

కొమ్మాది: టీడీపీ ప్రభుత్వ పాలనలో తమ లాంటి పేదల బతులకు భరోసా కరువైందని జీవీఎంసీ నాలుగో వార్డుకు చెందిన కే3 కాలనీ వాసులు వపోయారు. రచ్చబండలో తమ సమస్యలు వివరించారు.అర్హత ఉన్నా పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. కే3 కాలనీలో మంగళవారం వార్డు అధ్యక్షుడు గాదె రోశిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమంలో విజయనిర్మల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కాలనీలో పర్యటించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను విజయ నిర్మల దృష్టికి తీసుకువచ్చారు. పక్కా గృహాలపై ఫిర్యాదులు అందాయి. వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, సంక్షేమ పథకాలు రాకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. వీటికి అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. విజయనిర్మల మాట్లాడుతూ గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా వైఎస్సార్ సీపీ ప్రజలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ న్యాయకత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.


బీజేపీ నాయకులను కండువా కప్పి వైఎస్సార్‌సీపీ లోకి ఆహ్వానం పలుకుతున్న సమన్వయకర్త విజయనిర్మల

40 మంది బీజేపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరిక

జీవీఎంసీ నాలుగో వార్డుకు చెందిన బీజేపీ యువ మోర్చా సభ్యులు 40 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. బుట్టా సుధాకర్, గాలి నాయుడు, గోవింద, శ్రీనివాస్ తదితరులను విజయ నిర్మల కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మండే మహేష్, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి మధు, సూరిబాబు, మైనారిటీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

బీసీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీసీ నాయకులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు మధురవాడ అయ్యప్పనగర్‌లో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీసీ సెల్ నగర కార్యదర్శి పోతిన వెంకటరావు ఆవిష్కరించారు. ఉత్తరాంధ్ర కన్వీనర్ మల్లువలస జగదీశ్వరరావు, నాయకులు నాగోతి సూర్యప్రకాశరావు, ఇరోతి అప్పారావు, టీ. ప్రదీప్‌కుమార్, బెల్లాపు పాపారావు, సుందరరావు, పందిరి రాము పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో కుర్చీలాట!



విశాఖసిటీ:

- సీఈ బదిలీపై వీడని సందిగ్ధత
- నెలరోజులైనా అమలు కాని జీవో
- తెరపైకి మరో ఇంజినీర్ పేరు

కార్పొరేషన్ సీఈ బదిలీ వ్యవహారం వివాదం చినికి చినికి గాలివానలా మారుతోంది. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడి నెల రోజులు దాటినా అమలు కాని వైనం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవలే రిలీవింగ్ సర్క్యులర్ జారీ చేసిన ఉన్నతాధికారులు.. మళ్లీ సందిగ్ధంలో పడ్డారు.

ఇదీ పరిస్థితి : మహా విశాఖ నగర పాలక సంస్థలో చీఫ్ ఇంజినీర్ పర్యవేక్షణలో కోట్లాది రూపాయల పనులు జరుగుతాయి. దీంతో గతంలో ఇంజినీర్‌గా పనిచేసిన ఓ అధికారి ఈ కుర్చీపై కన్నేసి స్థానిక ప్రజాప్రతినిధులతో రూ.50 లక్షల వరకూ చెల్లిస్తానంటూ బేరసారాలాడినట్లు ప్రచారం జరిగింది. ప్రస్తుతం సీఈగా ఉన్న దుర్గాప్రసాద్ గతంలో తన పోస్టింగ్ వ్యవహారంపై ప్రభుత్వంతో యుద్ధం చేశారు. కోర్టుల్లో కేసులు వేసి విజయం సాధించారు. మరో సారి తన కుర్చీ కోసం బేరసారాలు సాగినట్టు తెలుసుకొని మరోసారి అడ్మినిస్ట్రేషన్‌తో సమరానికి సిద్ధమయ్యారు. ఇది తెలుసుకున్న సదరు ఇంజినీర్ చల్లగా జారుకున్నారు. ఇంతలో నవంబర్ 21న సీఈ దుర్గా ప్రసాద్‌ను వుడా చీఫ్ ఇంజినీర్‌గా, వుడా సీఈ చంద్రయ్యను జీవీఎంసీ సీఈగానూ బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. జీవో విడుదలై 40 రోజులు గడిచినా దుర్గా ప్రసాద్‌ను మార్చేందుకు మాత్రం మున్సిపల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ శాఖాధికారులు వెనకడుగు వేశారనే వాదనలు వినిపించాయి.

సర్క్యులర్‌తో చెలరేగిన వివాదం : ఇదిలా ఉండగా.. వుడా సీఈ చంద్రయ్య మాత్రం జీవీఎంసీకి వచ్చేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నతాధికారులకు సైతం చెప్పినట్లు సమాచారం. అయితే.. మూడు రోజుల కిందట రిలీవింగ్ సర్క్యులర్ ఈఎన్‌సీ నుంచి వెలువడటంతో మరోసారి వివాదం రాజుకుంటోంది. నెల రోజుల కిందట వరకూ చీఫ్ ఇంజినీర్‌ను బదిలీ చేయించేందుకు ససేమిరా అన్న కమిషనర్ సైతం.. ఇప్పుడు సీఈని బదిలీపై మౌనం వహిస్తున్నారని తెలుస్తోంది. జీవో విడుదలైనప్పటి నుంచి గరంగరంగా ఉన్న సీఈ దుర్గాప్రసాద్‌ను బుజ్జగించి ఆయన అభిప్రాయాన్ని సేకరించాలని ప్రభుత్వం రాయబారం పంపింది. మున్సిపల్ శాఖ ప్రధానాధికారులు ఇద్దరు దుర్గా ప్రసాద్‌తో మాట్లాడి బదిలీపై అభిప్రాయం సేకరించారు. ప్రస్తుతం ఉన్న ఇంజినీరింగ్ సిబ్బందిలో సీనియర్ జాబితాలో ఉన్న తనకు ఈఎన్‌సీగా పదోన్నతి ఇవ్వాల్సింది పోయి బదిలీ చెయ్యడమేంటని సీఈ వాదించినట్లు సమాచారం. పరిష్కార మార్గం చెప్పాలని సూచించడంతో జీవీఎంసీ సీఈగా కొనసాగిస్తూ.. వుడా సీఈగా ఎఫ్ఏసీ ఇవ్వాలనీ, లేకపోతే.. ఈఎన్‌సీ అడ్మిన్‌గా పదోన్నతి కల్పించి వుడా సీఈగా అదనపు బాధ్యతలు అప్పగించాలని అధికారులకు సీఈ చెప్పినట్లు సమాచారం.

తెరపైకి మరో పేరు

గతంలో జీవీఎంసీలో పనిచేసి ప్రస్తుతం విజయవాడలో ఎస్ఈగా పనిచేస్తున్న మరియన్నను గ్రేటర్ సీఈగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చెయ్యాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దుర్గా ప్రసాద్‌కు ఈఎన్‌సీ అడ్మిన్‌గా పదోన్నతి కల్పించడంలేదా వుడా చీఫ్ ఇంజినీర్‌గా కానీ, సీఆర్‌డీఏకు గానీ బదిలీ చేస్తూ మరో కొత్త జీవో జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని గ్రేటర్ ఇంజినీరింగ్ వర్గాలు చెబుతున్నాయి. తనకు జరుగుతున్న అన్యాయంపై సీఎంకు లేఖ రూపంలో ఫిర్యాదు చేసేందుకు సీఈ దుర్గా ప్రసాద్ సమాయత్తమవుతున్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు విడుదల కానున్నట్టు సమాచారం. అంత వరకూ వివాదానికి ఏవిధంగా పరిష్కారం లభిస్తుందో వేచిచూడాల్సిందే.

ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలపై ఆరా



సాక్షిలో వచ్చిన కథనం క్లిప్పింగ్


ప్రభుత్వ భూముల్లో నిర్మాణాల వద్ద విచారణ చేస్తున్న ఆర్ఐ

- ఉన్నతాధికారులకు నివేదిస్తాం
- ఆర్ఐ యశస్విని

మధురవాడ(భీమిలి): విశాఖ రూరల్ మండలం కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆనుకుని కొమ్మాది ఎస్సీ కాలనీ ఎదురుగా ఉన్న రూ.కోట్ల విలువచేసే ప్రభుత్వ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణ పనులను మండల స్పెషల్ ఆర్ఐ యశస్విని మంగళవారం పరిశీలించారు. మరుగుదొడ్ల పేరుతో చేపడుతున్న పనును వెంటనే నిలిపి వేయించి ఇక్కడ విచారణ చేపట్టారు. రెవెన్యూ శాఖలో కింది స్థాయి సిబ్బంది, అధికారులు లోపాయికారంగా సహకరించడంతో కొద్ది రోజులుగా కొమ్మాది సర్వే నంబర్ 159/3లో మరుగుదొడ్ల పేరుతో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇక్కడ 1971లో ఉప్పాడ గురయ్యకు డి పట్టా మంజూరు చేయగా నిబంధనలకు విరుద్ధంగా దీనిని ఉపయోగించడం వల్ల డి పట్టా రద్దు చేసి ప్రభుత్వం ఈ భూమిని స్వాధీనం చేసుకుని వెంకట్ నగర్ అని బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు 25 సెంట్లు మేర భూ ఆక్రమణకు పాల్పడిన కేసులో సిట్ ఆదేశాల మేరకు టీడీపీ నాలుగో వార్డు తాజా, మాజీ అధ్యక్షుడ్ని అరెస్టు చేశారు. ఇవేమీ పట్టకుండా ఈ భూమిని కొనుగోలు చేశామని చెబుతున్న పలువురు వ్యక్తులు ఇక్కడ యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న వైనంపై మంగళవారం 'సాక్షి'లో 'సందిట్లో సడేమియా' శీర్షికన ఓ కథనం ప్రచురితమైంది. దీనిపై తహసీల్దార్ భాస్కరరెడ్డి స్పందించారు. విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో ఆర్ఐ యశస్విని ఈ ప్రాంతానికి వచ్చారు. ఈ సందర్భంగా ఈ భూములు తాము 1976 ప్రాంతంలో కొనుగోలు చేశామని, జీవీఎంసీ ఇంటి పన్ను, కుళాయి, విద్యుత్ కనెక్షన్, అన్ని హక్కులూ ఉన్నాయని, సదరు వ్యక్తులు విచారణలో పేర్కొన్నారు. దీనిపై నివేధిక తయారు చేసి ఉన్నతాధికారులకు వెంటనే అందజేస్తామని యశస్విని చెప్పారు.

రెవెన్యూలో పదోన్నతులు, బదిలీలు

- సీనియర్లుగా 18 మంది జూ.అసిస్టెంట్లు
- ఏడుగురు ఆఫీస్ సబార్డినేటర్లకు జూ.అసిస్టెంట్లుగా పదోన్నతి

విశాఖసిటీ: జిల్లా రెవెన్యూ శాఖలో పదోన్నతితో కూడిన బదిలీలు జరిగాయి. సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న పలువురు జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేటర్లకు పదోన్నతులు కల్పిస్తూ కొత్త ప్రాంతాల్లో పోస్టింగ్‌లు కల్పించారు. ఈ మేరకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 18 మంది జూనియర్ అసిస్టెంట్లు..సీనియర్ అసిస్టెంట్లుగా, ఏడుగురు ఆఫీస్ సబార్డినేటర్లు జూనియర్ అసిస్టెంట్లగా పదోన్నతులు పొందారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

పెదవాల్తేరు(విశాఖ తూర్పు):

చినవాల్తేరులో జరిగిన ఓ చోరీ కేసులో నిందితుడిని మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. చినవాల్తేరులో ఈ నెల 25న ఓ ఇంట్లో మహిళ ఒంటరిగా ఉండడాన్ని చూసి నాలుగు తులాల బంగారం చోరీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి సెల్ల పాలవెల్లి (22) అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేశారు. ఇతడి స్వస్థలం కె.కోటపాడు అని మూడో పట్టణ ఎస్ఐ హరికృష్ణ తెలిపారు. నిందితుడి నుంచి రెండున్నర తులాల బంగారం రికవరీ చేశామని తెలిపారు.

కార్మికులను ముంచిన జేసీఎం సంఘాలు

- వైఎస్సార్ టీయూసీ నేతల ఆరోపణ

ఉక్కునగరం(గాజువాక): స్టీల్‌ప్లాంట్ జేసీఎం సంఘాలు కార్మికులను నట్టేట ముంచాయని స్టీల్ వైఎస్సార్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప ఆరోపించారు. మంగళవారం ఎస్.ఎం.ఎస్ విభాగంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల చెల్లించాల్సిన హెచ్‌ఆర్ఏపై జేసీఎం సంఘాలు నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. యాజమాన్యం లాభ, నష్టాలతో సంబంధం లేకుండా రివైజ్డ్ బేసిక్‌పై 20 శాతం హెచ్‌ఆర్ఏ చెల్లించాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టీయూసీ నేత మస్తానప్ప


కార్మికుల పెన్షన్ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబూరావు, జీవీవీ శ్రీనివాసరావు, దరిగి రవి, బి.పి.రెడ్డి, సాపే బ్రహ్మయ్య, వి. అప్పలరెడ్డి, బి.వి. రామయ్య పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో..



బీచ్‌రోడ్డులో వాకర్స్


ఉదయం 7 గంటలకు దట్టంగా కురుస్తున్న పొగమంచు

నగరంలో చలితో పాటు మంచు తీవ్రత ఎక్కువైంది. గాలిలో తేమ శాతం అధికం కావడం, వాతావరణంలో మార్పుల కారణంగా శీతలగాలుల ప్రభావం చూపుతోంది. అల్పపీడనం పక్కకు వెళ్లిపోయినా గాలుల తీవ్రత మాత్రం తప్పడం లేదు. ఏజెన్సీలో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఉదయం 10 గంటలవుతున్నా మంచుదుప్పటి వదలడం లేదు. మైదాన ప్రాంతాల్లో సాయంత్రం నుంచి తెల్లారేదాకా ఇదే పరిస్థితి. శివారు ప్రాంతాల్లో రోడ్లు కనిపించడం లేదు. ఫోకస్ లైట్లపైనే వాహనాల రాకపోకలు. ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లో?



మంచుతెరల చాటున చిన్నారుల ఆటలు




ఉదయం 6.30 గంటలకు పది మీటర్ల దూరంలోనూ కనిపించని ఇళ్లు, చెట్లు

కరిస్తే కరవనీ!..


వీధుల్లో తిరుగుతున్న కుక్కలు



కుక్కలను మేమేం చెయ్యలేం

- చికిత్సలే చేయగలం
- జీవీఎంసీ అధికారుల నిర్లక్ష్యమిదీ
- ప్రాణాలు తీసేస్తున్న శునకాలు

విశాఖసిటీ:

నగరంలో కుక్కలున్నాయని తెలుసు. కానీ.. వాటికి కుటుంబ నియంత్రణ చికిత్సలు చేసి ఏ ప్రాంతంలో పట్టుకున్నామో తిరిగి అక్కడే వదిలెయ్యడమే మా బాధ్యత. అంతకు మించి ఈ విషయంలో మేమేం చెయ్యలేం.

–ఇదీ జీవీఎంసీ వెటర్నరీ అధికారుల సమాధానం.

కుక్కలు చెలరేగి నగర ప్రజల పిక్కలు తీస్తున్నా గ్రేటర్ అధికారుల మాత్రం గుంభనంగా వ్యవహరిస్తున్నారు. పోయేదేముంది.. ప్రజల ప్రాణాలే కదా అన్నట్లుగా వాటి నియంత్రణకు చర్యలు తీసుకోకుండా విడిచిపెడుతున్నారు. ఎవరైనా అడిగితే సుప్రీంకోర్టు నిబంధనలు మా చేతులు కట్టేస్తున్నాయంటూ తప్పించుకుంటున్నారు. ఏటా కోటి రూపాయలు ఖర్చు చేస్తున్నా.. కుక్కల సంఖ్యను మాత్రం అరికట్టలేని పరిస్థితిలో గ్రేటర్ అధికారులున్నారు. నగరంలో కుక్కలు చెలరేగుతున్నాయ్.. నిత్యం ఎక్కడో ఒకచోట శునకాల దాడిలో పదుల సంఖ్యలో గాయపడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. అయినా గ్రామ సింహాల దూకుడుకు జీవీఎంసీ అధికారులు మాత్రం అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు. తాజాగా గుడ్లవానిపాలెంలో ఐదేళ్ల బాలుడు రాముపై దాడి చేసి నోట కరచుకొని లాక్కెళ్లిన ఘటన భయభ్రాంతులకు గురిచేసింది.

ప్రజలకు హాని తలపెడితే సరేనా..

ఇటీవల ముడసర్లోవలో మూడు కుక్కలు మృతి చెందాయి. ఆపరేషన్లు చేసిన సమయంలో జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే అభం శుభం తెలీని శునకాలు చచ్చిపోయాయంటూ పోలీస్ కేసులు, పోస్ట్ మార్టం పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రచ్చ చేశారు. కుక్కల్ని పట్టుకుంటే స్వచ్ఛంద సంస్థలు హడావుడి చేస్తుంటాయి. చట్టాల్ని ఉల్లంఘించి మూగజీవాలను హింసిస్తున్నారంటూ ధర్నాలు నిరసనలు చేస్తుంటారు. కానీ.. అదే శునకాల దాడిలో చిన్నారులు తీవ్రంగా గాయపడినా, మరణించినా ఒక్క మూగజీవాల సంరక్షణ సభ్యులు పల్లెత్తు మాటనకపోవడం దారుణం. ఎంతసేపూ కుక్కల్ని హింసిస్తున్నారంటూ వాటి తరపున పోరాడే జంతు ప్రేమికులు.. అదే కుక్కల వల్ల నగర వాసులు పడుతున్న ఇబ్బందుల్ని మాత్రం పట్టించుకోవట్లేదు. గతంలో కుక్కలు దాడి చేస్తే వాటిని పట్టుకొని వెటర్నరీ సిబ్బంది చంపేసేవారు. కానీ జంతుప్రేమికులు, బ్లూ క్రాస్ వంటి సంస్థలు పెద్ద ఎత్తున నిరసన శునకాల సమస్య తగ్గాలంటే వాటి చంపాల్సిందేనన్న విధానాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. కుక్కల్ని చంపకుండా వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసి పట్టుకున్న చోటే తిరిగి విడిచిపెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. వీధుల్లో కుక్కల్ని పట్టుకొని శస్త్ర చికిత్సలు నిర్వహించి తిరిగి అక్కడే విడిచిపెడుతుండటంతో.. నగర వాసులకు కుక్క కష్టాలు తగ్గడం లేదు.

ఇలా చేస్తే ఎలా తగ్గుతాయ్..?

జీవీఎంసీ అధికారుల లెక్క ప్రకారం ఐదేళ్ల క్రితం నగరంలో 70 వేలు కుక్కలు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఇవి సుమారుక్ష లక్షన్నర ఉంటాయని చెబుతున్నారు. ఏటా 15 వేల వరకూ కుని శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. అంటే ఐదేళ్లలో వీటి సంఖ్య తగ్గాల్సింది పోయి పెరుగుతూ వస్తోంది. సాధారణంగా ఒక కుక్క కాన్పులో సుమారు 8 పిల్లల్ని కంటుంది. ఏటా టార్గెట్ పేరుతో 15 వేల కుక్కల వరకూ ఆపరేషన్లు చేస్తున్నారు. మిగిలిన కుక్కల్లో సగానికిపైగా ఆడకుక్కలు ఉంటున్నాయి. వచ్చే ఏడాది నాటికి వీటిలో సగం కుక్కలు పిల్లల్ని కంటున్నాయి. అంటే.. ఏడాది తిరిగేలోపు సుమారు 25 నుంచి 30 వేల కుక్కల వరకూ పెరుగుతున్నాయి. ఈ లెక్కన టార్గెట్ల పేరుతో సగం సగం ఆపరేషన్లు చేస్తున్న కొద్దీ మరో 30 వేల కుక్కలు అదనంగా పెరుగుతూ వస్తున్నాయి. జీవీఎంసీ అధికారులు నియంత్రణ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జీవీఎంసీతో పాటు విశాఖ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ కేర్ ఆఫ్ యానిమల్స్ (వీఎస్‌పీసీఏ) అనే సంస్థతో కలిసి ఈ యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం నగరంలో జరుగుతోంది. ఒక్కో కుక్కకు శస్త్ర చికిత్స చేసేందుకు రూ.1100 వరకూ ఖర్చవుతుందని గ్రేటర్ అధికారులు లెక్కలు చెబుతున్నారు. దీని ఫలితంగా కార్పొరేషన్ ఖజనాలో ఏటా కోటి రూపాయలు ఖర్చవుతున్నా.. కుక్కల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల్లో ఈ ఏడాది జీవీఎంసీ టార్గెట్
26,000 కుక్కలు

ఇప్పటి వరకూ శస్త్రచికిత్సలు పూర్తి చేసినవి : 13,909

ఇంకా చెయ్యాల్సినవి : 12,091

రోజుకు జరుగుతున్న కుని చికిత్సలు: 54

రోజుకు కేజీహెచ్‌లో నమోదవుతున్న కుక్క కాటు కేసులు : 45–55

రెండేళ్ల క్రితం రెండు నెలలకోసారి వినియోగించిన వ్యాక్సిన్ 2,400 డోసులు

ప్రస్తుత వినియోగం 2,420 (నాలుగు నెలలకు)

బాలుడిపై వీధికుక్కల దాడి

- రక్షించిన స్థానికులు..
- తీవ్రగాయాలతో కేజీహెచ్‌కు తరలింపు


కుక్కల దాడికి గురైన బాలుడు సాయిరామ్

సాగర్‌నగర్ (విశాఖతూర్పు): జీవీఎంసీ ఆరో వార్డులో కుక్కల బెడద అధికమైంది. ఇంటి ముందు రోడ్డుపై తిరుగుతున్న ఐదేళ్ల బాలుడిపై నాలుగు వీధికుక్కలు మూకుమ్మడిగా దాడిచేసి బీభత్సం సృష్టించాయి. బాలుడిని తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు చూసి అప్రమత్తమై వాటిని చెల్లాచెదురు చేయడంతో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. గుడ్లవానిపాలెంలో బిసాయి సహదేవ్, సుశీల దంపతులు నివాసముంటున్నారు. వారి ఐదేళ్ల బాలుడు బిసాయి భక్తోరామ్ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి ముందు రోడ్డుపై ఆడుకుంటుండగా నాలుగు కుక్కలు వచ్చి ఒకేసారి దాడి చేసి కరిచాయి. బాలుడు కేకలు వేయడంతో పక్కింటి వాళ్లు వచ్చి కుక్కలను రాళ్లతో బెదరించి బాలుడిని కాపాడారు. బాలుడి తల ఎడమవైపు నుదిటి పైన, దవడ కింద భాగం వద్ద తీవ్రంగా గాయాలయ్యాయి. సాగర్‌నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రథమ చికిత్స చేసిన అనంతరం కేజీహెచ్‌కు తరలించారు.

మత్స్యకారులకు వైఎస్సార్ సీపీ సంఘీభావం


మత్స్యకారుల రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు తైనాల విజయకుమార్, మళ్ల విజయప్రసాద్, గుడివాడ అమర్‌నాథ్, కోలా గురువులు, సత్తి రామకృష్ణా రెడ్డి, చంద్రమౌళి, విజయనిర్మల

- ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీని వెంటనే నేరవేర్చాలి : వైఎస్సార్ సీపీ నేతలు

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారని, సీఎం అయిన తరువాత ఆ హామీని అమలు చేయకపోవడం దారుణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తైనాల విజయకుమార్, గుడివాడ అమర్‌నాథ్, నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ పేర్కొన్నారు. జీవీఎంసీ గాంధీ పార్కువద్ద మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షలకు వైఎస్సార్ సీపీ సంఘీభావం తెలిపింది. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మత్స్యకార మహిళలు, మత్స్యకార సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో వస్తున్న సెజ్‌లు, ఫార్మా, హబ్బులు, పెట్రో కారిడార్లు, కెమికల్ ఇండస్ట్రీలు వల్ల సముద్రం కాలుష్యమై నష్టపోతున్నారని అన్నారు. మత్స్యకారులకు ఎస్టీ జాబితాలో చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు జరిగిన అన్యాయాన్ని వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1970లో అసెంబ్లీలో మత్స్యకారులకు ఎస్టీలో చేర్పించాలనే అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం ఆట, పాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ దక్షిణ, భీమిలి, ఉత్తర నియోజకవర్గాల సమన్వయకర్తలు కోలా గురువులు, అక్కరమాని విజయనిర్మల, సత్తిరామకృష్ణా రెడ్డి, నపల చంద్రమౌళి, నగర మహిళా అధ్యక్షురాలు గరికిని గౌరి, రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆళ్ల శివగణేష్, భీమిలి నగర అధ్యక్షుడు అక్కరమాని వెంకటరమణ, బీసీ సెల్ విభాగం రామన్నపాత్రుడు, మాజీ కార్పొరేటర్ ఎస్.ఎ.వల్లీ, తీరప్రాంత వాడ బలిజ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పీరుపల్లి రాజా, విశాఖ కోస్టల్ మేకనైజడ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బర్రి కొండబాబు, కన్వీనర్ మూగి శ్రీరామూర్తి, తీరప్రాంత వాడ బలిజ సంక్షేమ సంఘం ఫౌండర్ వాసుపల్లి కృష్ణారావు, అర్జాల వెంకటరమణ, గంటా పాపారావు, ఏపీ మెషీన్స్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీసీ అప్పారావు, మాజీ కార్పొరేటర్లు బి.నీలకంఠం, కోమర అప్పలరాజు, కోస్ట మత్స్యకార సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ తెప్పల శాంతరామ్ పాల్గొన్నారు.

కేఏటీ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ప్రతిభ


కేఏటీ రెండో దశకు చేరిన విద్యార్థులతో శ్రీచైతన్య యాజమాన్యం

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): గతేడాది నవంబర్‌లో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్(కేఏటీ)–2017 ఒలంపియాడ్ పరీక్షలో శ్రీచైతన్య రామ్‌నగర్ బ్రాంచ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు శ్రీచైతన్య టెక్నోస్కూల్ ఉత్తరాంధ్ర ఏజీఎమ్ ఎమ్.వి.సురేష్ తెలిపారు. 55 మంది సీ–బ్యాచ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, తొలిసారిగా నిర్వహించిన నాలెడ్జ్ ఎసెస్‌మెంట్ టెస్ట్‌లో గణితంలో 18మంది, ఫిజిక్స్‌లో 24, కెమిస్ట్రీలో 13 మంది విద్యార్థులు రెండవ దశకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డి.భానుగణేష్‌కుమార్ తెలిపారు. శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ ప్రోగ్రామ్స్, అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వల్ల మాత్రమే ఈ విజయాలు సాధ్యమయ్యాయని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావు తెలిపారు. ఇటీవల విడుదలైన ఎన్‌టీఎస్ఈ, ఐఎన్‌టీఎస్‌వో, ఐఏపీటీ, ప్రీ–ఆర్ఎంవో, ఎన్ఎస్‌వో, యూసీవో, ఏఎమ్‌టీఐ, డాక్టర్ ఏఎస్ రావు, డీఎస్ఎల్ వంటి ప్రతిష్టాత్మక ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య అగ్రస్థానాన్ని సాధించిందని స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు


సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే
ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)
$\angle BQP = \angle BDC = 90^\circ$
కో.కో. నియమం ప్రకారం
$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.
అప్పుడు
$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా
$\Delta PQD \sim \Delta ABD$
అని చూపొచ్చు. అప్పుడు
$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)
1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$
$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$
$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$
$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ గమనిక: ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= $4x$–3, AE=$8x$–7, BD= $3x$–1, CE= $5x$–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.




5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'
విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'
లంబకోణ త్రిభుజం ΔABCలో
$\angle B = 90^0$ అయితే..
$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు


1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.




AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..
దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.
నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.
పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం
AC = x మీ. అనుకుంటే..
పటం నుంచి AE = 24 మీ.,
CE = CD–DE =12 – 5 = 7 మీ.
లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం
$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$
$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$
$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి
$(AQ)^2=(AC)^2 + (QC)^2$,
$(BP)^2 = (BC)^2 + (CP)^2$
$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$
$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$
$= AB^2 + PQ^2$
($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$,
$PQ^2= PC^2+ QC^2$)

3.




పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..
$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$
రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి
$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$
$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$
$\Rightarrow 576+100 = 4(AB)^2$
$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$
$\therefore$ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)




AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,
AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.
13 సెం.మీ. పొడవున్న భుజానికి




గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.
ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు
$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$
ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు
$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$
$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$
= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2}+\frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



డీఎస్సీ ఇంగ్లిష్ ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: ***(AP TET - 2015)***

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

5, 6 తేదీల్లో నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు



మాట్లాడుతున్న సీఎస్ఐ చైర్మన్ ప్రబీర్‌రామ్ చౌదరి

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో నూతన ఆవిష్కరణలపై ఈనెల 5, 6 తేదీల్లో జాతీయస్థాయి సదస్సును నగరంలోని హోటల్ గేట్‌వేలో నిర్వహించనున్నామని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ చైర్మన్ ప్రబీర్ రామ్ చౌదరి తెలిపారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ సౌజన్యంలో ఇంప్యాక్ట్–2018 పేరిట సదస్సు జరగనుందన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, ప్రొఫెసర్ విశ్వనాథం, ఉప్పలపాటి శ్రీనివాస్‌రాజ్, దాసరి రామకృష్ణ, శాంతకుమార్, బీకే మూర్తి తదితరులు హాజరుకానురన్నారు. విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, ఐటీ రంగ ఉద్యోగులు, నిపుణులకు అవగాహన కల్పించనున్నారన్నారు. ఆర్ఎన్ఐఎల్ జీఎం కేవీఎస్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

సీతంపేట(విశాఖ ఉత్తర): స్వామి వివేకానంద 155వ జయంతి సందర్భంగా ఈనెల 7న అనకాపల్లిలో జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నట్టు జనజాగరణ సమితి జిల్లా అధ్యక్షుడు గేదెల స్వరూప్ తెలిపారు. ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో మంగళవారం పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. 50 కేజీల లోపు నుంచి 75 కేజీల వరకూ ఏడు తరగతుల్లో, మాస్టర్స్‌ల్లో పోటీలు జరుగుతాయన్నారు. ప్రతి తరగతికి 5 బహుమతులు, మొదటి ముగ్గురికి నగదు అందిస్తామని చెప్పారు. వివరాలకు 95531 15056, 99668 60419 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో విశాఖ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే గురునాథరావు, సమితి జోనల్ ఇన్‌చార్జిలు రాజు, అనుదీప్, కే దామోదరగుప్త, మహమ్మద్, మహేంద్రరెడ్డి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టీయూ-142 సందర్శన వేళలివే..

పెదవాల్తేరు(విశాఖతూర్పు): బీచ్‌రోడ్డులోని కురుసుర జలాంతర్గామి మ్యూజియం ఎదురుగా గల టీయూ–142 యుద్ధవిమాన మ్యూజియం సందర్శన వేళలను వుడా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యుద్ధవిమాన మ్యూజియం రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సెలవుదినం అని పేర్కొన్నారు. ప్రవేశ రుసుం పెద్దలకు రూ.70, పిల్లలకు రూ.40 అని తెలిపారు. 12 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచిత ప్రవేశం ఉంటుందని తెలిపారు.

నగరంలో నేడు

- ఉదయం 10.30 గంటలకు సమాజ చైతన్య వేదిక నిర్వహణలో చినవాల్తేరు మున్సిపల్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
- సాయంత్రం 4 గంటలకు పౌర గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం
- సహృదయ సాహితి నిర్వహణలో సాయంత్రం 6 గంటలకు బీవీకే కళాశాలలో నవవత్సర కవిసమ్మేళనం
- సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో సినీ సంగీత విభావరి

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,220
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,100
వెండి కిలో ధర	39,900

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	380.00
విజయనగరం	384.00
శ్రీకాకుళం	384.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





2 కంట్రీస్ : జ్యోతి: విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00, 2.30, 6.15,9.30, వీమ్యాక్స్ స్క్రీన్–3,11.00, 2.30, 6.30, 9.30, శ్రీరామా : విశాఖపట్నం 2552445, 11.00, 2.45, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

ప్రాజెక్ట్ జెడ్ : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562 480, 11.00, 2.30, 6.30, 9.15,

ఒక్క క్షణం : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00, కామేశ్వరి : మద్దిల పాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, మ్యాక్స్ స్క్రీన్–1,11.00, 2.30, 6.15, 9.45,

Hello(అఖిల్) : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 1.45, 5.45, 9.00, శ్రీవెంకటేశ్వర : విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్

Tiger (zinda Hai) : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,రమాదేవి: విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30, 3.00, 6.45, 10.00, ,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

MCA : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35. 8.40,జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, కిన్నెర : మద్దిల పాలెం: 6525600, 11.00, 2.30, 6.15,9.45, మ్యాక్స్ స్క్రీన్–2,11.00, 2.30, 6.15, 9.45, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, చిత్రాలయ ఐనాక్స్, వరుణ్, సీఎంఆర్,

లచ్చి : వెంకటేశ్వర : ఫోన్: 2565566, 11.00, 2.30, 6.15, 9.30,

జవాన్ : పరమేశ్వరి : కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45.

ఉన్నది ఒకటే జిందగీ : శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45,

రాజా ది గ్రేట్ : శ్రీకాంతి : 11.00, 2.45, 6.15, 9.30.

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి
- రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
- వసంతోత్సవం – ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
- బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్




మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

సాక్షి సంబరాలతో అదృష్ట సాక్షాత్కారం

- లక్షాధికారి కావాలన్న కల సాకారం
- జగదీశ్వరరావుకు దక్కిన సంతోషం



లక్కీ డ్రా తీసిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

పెదగంట్యాడ(గాజువాక):

'సాక్షి' పండుగ సంబరాలలో సామాన్యులకు అదృష్టం దక్కుతోందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం గాజువాకలోని వైభవ్ జ్యూయలర్స్‌లో నిర్వహించిన 'సాక్షి' పండుగ సంబరాల పదో డ్రా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుకో అదృష్టవంతుడికి రూ. లక్ష బహుమతి వస్తూ ఉండడంతో లక్కీడ్రా కోసం మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తీసిన డ్రాలో వైభవ్ జ్యూయెలర్స్‌లో షాపింగ్ చేసిన జగదీశ్వరరావు (కూపన్ నెంబర్– 012874) లక్ష రూపాయల బహుమతిని గెలుచుకున్నారు.

సోమవారం లక్కీ విన్నర్ ఈశ్వరమ్మ, వైభవ్ జ్యూయలర్స్ మేనేజర్లు కన్సొలేషన్ బహుమతులకు డ్రాతీశారు. కార్యక్రమంలో 'సాక్షి' యాడ్స్ రీజనల్ మేనేజర్ అరుణ్ కుమార్, డెప్యూటీ మేనేజర్ గోపీ కృష్ణ పాల్గొన్నారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు

మానస– సెల్‌పాయింట్, సాయివివేక్–లక్కీ జీన్స్ కార్నర్, పెంటయ్య– తిరుపూర్ గార్మెంట్స్, ఆర్ఆర్ ఏజెన్సీస్– శ్రీనివాస యమహా, కె. రవికుమార్– బాయ్ లండన్, పి. మురళి– బాయ్ లండన్

నేటి డ్రా సీతమ్మధార సెల్ పాయింట్‌లో..

'సాక్షి' సంబరాలలో భాగంగా బుధవారం పదకొండో డ్రా కార్యక్రమం సీతమ్మధారలోని సెల్ పాయింట్‌లో జరుగుతుంది. ఈ సందర్భంగా రూ. లక్ష బహుమతి విజేతను, కన్సొలేషన్ బహుమతుల విజేతలను డ్రా ద్వారా నిర్ణయిస్తారు.

'సాక్షి'తో పండగొచ్చింది



ద్వారకానగర్‌లోని ఏఎన్ఆర్ షాపింగ్ మాల్‌లో మా పిల్లలకు దుస్తులు కొన్నాను. 'సాక్షి' లక్కీ డ్రాలో లక్ష రూపాయలు గెలుచుకున్నానని సిబ్బంది ఫోన్ చెయ్యడంతో ముందు నమ్మలేకపోయాను. నా జీవితంలో ఇలాంటి క్షణాలు వస్తాయని ఊహించలేదు. 'సాక్షి' ఈ పండుగను జన్మలో మరిచిపోలేని విధంగా చేసింది. పిల్లల భవిష్యత్తుకు, వారి చదువుకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా.

– ఈశ్వరమ్మ, మద్దిలపాలెం.

మరువలేని అనుబంధం



మూడేళ్లుగా సాక్షి సంబరాలు వైభవ్‌లో జరుగుతున్నాయి. మంగళవారం కూడా వైభవ్ కస్టమర్‌కు రూ. లక్ష బహుమతి లభించడం చాలా ఆనందంగా ఉంది. 'సాక్షి'తో అనుబంధాన్ని చిరకాలం గుర్తుండేలా చేస్తున్న సంబరాలు అందరి మదిలో నిలుస్తాయి. సంక్రాతికి ముందే సామాన్యుల ఇంట్లో పండుగ వాతావరణం సృష్టిస్తున్న 'సాక్షికి అభినందనలు. ఇలాంటి పండుగల వల్ల వినియోగదారులే కాక వ్యాపారులూ ఆనందంగా ఉం టారు.

– **నేతాజీ**, వైభవ్ జ్యూయెలర్స్ మేనేజర్, గాజువాక

సాక్షి పండుగ సంబరాలు 02-01-2018న జరిగిన డ్రా విజేతలు

స్థలం : వైభవ్ జ్యూయలర్స్, గాజువాక
(తేది : 02-01-2018)

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	కొనుగోలు చేసిన షోరూం
మొదటి రూ॥ లక్ష విజేత	012874	T. Jagadeswar Rao	Vaibhav Jewellers
కన్సొలేషన్ బహుమతులు			
మొదటి బహుమతి	057895	Manasa	Cellpoint
రెండవ బహుమతి	006128	P. Sai Vivek	Lucky Retail Stores
మూడవ బహుమతి	019899	P. Pentayya	Tirupur Shopping Mall
నాల్గవ బహుమతి	054099	R.R.Agencies	Srinivasa Yamaha
ఐదవ బహుమతి	006715	K. Ravikumar	Boy London
ఆరవ బహుమతి	006865	P. Murali	Boy London

డ్రా వివరాలకు సంప్రదించండి : 9912220762



Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో..

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..



అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..



బాదంపప్పును స్వీకరిస్తూ..



ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..



బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు

అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ



సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం



జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

